


## కన్నుల పండుగగా నృసింహుని నిత్య కల్యాణం


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 09, జనవరి 2023 16 పేజీలు










# ఘోర.. ప్రమాదం



### డివైడర్‌ను ఢీకొట్టిన కారు
### ముగ్గురికి మృతి
### నలుగురికి గాయాలు
### మృతులంతా ఖమ్మం వాసులు

2 లో..



**కట్టంగూర్, జనవరి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (65)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెంది మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఖమ్మంకు చెందిన ఒకే కుటుంబా నికి చెందిన బంధువులు హైద్రాబాద్‌లో జరిగే వలీమా డిన్నర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో హైద్రాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుం డగా నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం సమీ పంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొని అదు పు తప్పి పక్కనేవున్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఎం.డి.ఇద్దాత్(21), ఎస్.కె.సమీపర్(21), ఎస్.కె. యాసిన్ (18)లు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా ప్రమాదంలో మరో నలుగురు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామనేని ఆసుపత్రికి తరలించారు.



# సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

### గిడ్డంగుల గోదామును ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**అడ్డగూడూర్, జనవరి 08 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్ల రామారం గ్రామ సమీపంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ సంస్థ నిర్మించిన 15 వేల మెట్రిక్ టన్నులు నిలవచేసే నూతన గోదాములను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ చేతులమీదుగా ప్రారంభించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద గోదాముల్లో ఒకటైన గోదాము అడ్డగూడుర్ మండలంలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత రైతులకు గొప్ప వరమని పలువురు పేర్కొన్నారు.

అనంతరం మోత్కూర్, అడ్డగూడూర్ బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రోళ్లకి కేసీఆర్ అంటే గిట్టదని ప్రచారం చేసిన వారి చెంపచెళ్లుమనేలా బిఆర్ఎస్ ప్రస్థానం ఆంధ్రా నుండే మొదలైందని, ఆంధ్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వం మాకుంటే బాగుండని అనుకుంటున్నారన్నారు. భారతదేశంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్ పోకుండా ఉన్న రాష్ట్రాల్లో మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. సుమారు 40 వేల చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించి వ్యవసాయ రంగానికి సాగునీరు అందిస్తూ సుభిక్షంగా అన్నపూర్ణ రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కెసిఆర్ రైతు పక్షపాతి అని తెలంగాణ మాదిరిగానే దేశంలో సుబిక్ష పాలనకోసమే బిఆర్ఎస్ పుట్టుకొచ్చిందన్నారు. వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పాలన చూసి



2 లో..



2లో...

# బంగారు తెలంగాణే ధ్యేయంగా దూసుకుపోతున్న కేసీఆర్ సర్కార్

**- ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

**దామరచర్ల జనవరి 8 ప్రభాతవార్త**

బంగారు తెలంగాణే ధ్యేయంగా కేసీఆర్ సర్కార్ అభివృద్ధిలో దూసుకుపోతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొత్తపేటతండా, నూనావత్‌తండా,

### బడి బయట విద్యార్థులపై..

# సమగ్ర సర్వే



2లో...

### ఈ నెల 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనున్న సర్వే

**నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త**

నేటి సమాజంలో విద్య ప్రాధాన్యత పెరుగుతుంది. విద్యతోనే సమాజంలో పూర్తి స్థాయి గుర్తింపు లభిస్తుంది. విద్య ప్రాధాన్యతను గుర్తించి చదువులో రాణించి ఎంతో మంది అనుకున్న లక్ష్యాలను చేరుతున్నారు. వివిధ రంగాల్లో ఎంతో మందికి ఉపయోగపడుతున్నారు. పాలకులు కూడా ప్రతి విద్యార్థి చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఎన్నో పాఠశాలలను ప్రారంభిస్తుంది. ముఖ్యంగా గురుకుల పాఠశాలలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్, వసతి గృహాలు కూడా ప్రారంభించి ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకునేందుకు

# జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన మహ్మద్ సోహైల్ సొంత సోదరిని హైదరాబాద్‌కు ఇచ్చి వివాహం జరిపించగా హైదరాబాద్‌లోని మోయినాబాద్‌లో జరిగిన వలీమా డిన్నర్‌కు ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ఇన్నోవా కారులో తరలివెళ్లారు. శనివారం రాత్రి ఫంక్షన్‌ను చూసుకొని అదేరాత్రి తిరిగి ఖమ్మంనకు బయలుదేరారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం స్టేజిసమీపంలోనికి చేరుకునే సరికి వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొట్టి చెట్టును తాకి బోల్తాపడింది. దీంతో కారులోవున్న ఎండి ఇద్దాత్, ఎస్.కె.సమీర్, ఎస్.కె.యాసిన్‌లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందగా డ్రైవర్ అర్షద్అలీ, ఎస్.కె.కలీమ్, ఎస్.కె.సలీమ్‌లు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈప్రమాదంలో మహ్మద్ సోహైల్, ఎం.డి.అత్తార్, ఎస్.కె.ఆతీఫ్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా ప్రమాదానికి డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తే కారణమని తెలుస్తుంది. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం శవాలను మృతుల కుటుంబాలకు అప్పగించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

## ఇమ్మడి బిఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభించిన మంత్రులు

**అడ్డగూడూర్, జనవరి 08 ప్రభాతవార్త:**

మండలంలోని కంచనపల్లి గ్రామ సమీపంలో తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్ ఇమ్మడి సోమనర్సయ్య నూతనంగా నిర్మించిన రైస్ బాయిల్డ్ ఆయిల్ ప్లాంట్ ఇండస్ట్రీయల్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. పలువురికి సంగీతవాయిద్యా నడుమ ఘనంగా స్వాగతం కలికి ఆయిల్‌మిల్లులోని పలు యంత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే మొట్టమొదటి రైస్ బాయిల్డ్ ఆయిల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఈ ప్లాంటు ద్వారా సుమారు 200 మందికి ఉపాధి లభిస్తుందని, ఇలాంటి ప్లాంటు ఏర్పాటు చేసి ప్రారంభానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని పిలవడం శుభ సంతోషకరమని ప్లాంట్ ఎండి.ఇమ్మడి సోమనర్సయ్యకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు యాదాద్రి భువనగిరి



జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాజ్యసభ్య సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర గిడ్డంగు సంస్థ కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, స్థానిక ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, మార్కెట్ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

అవకాశం కల్పిస్తుంది. అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరగా కొందరు మాత్రం బడి బయటనే ఉన్నారు. సరైన ప్రోత్సాహం లేకపోవడం, విద్యార్థుల్లో చదువుకోవాలనే ఆలోచనలు సన్నగిల్లడం తదితర కారణాలతో ఎంతో మంది విద్యార్థులు పాఠశాలలకు దూరం అవుతున్నారు. మొదట్లో పాఠశాలల్లో చేరినప్పటికీ ఆ తరువాత ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే బడి మానేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒకడుగు ముందుకేసి బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ విద్యా సంవత్సరం ఈ నెల 6న బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించేందుకు సమగ్ర సర్వే ప్రారంభమైంది. ఈ నెల 18 వరకు సర్వే కొనసాగనుంది. ఆయా మండలాల్లో రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్(సిఆర్‌పి) సర్వే చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి బడి బయట విద్యార్థులను గుర్తించి ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలి. తరువాత తల్లిదండ్రులతో మాట్లాడి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చి పాఠశాలల్లో చేర్పించేలా చూడాలి. ప్రతి ఏటా ఈ సర్వే ద్వారా బడి మానేసిన 14 స ంవత్సరాలలోపు విద్యార్థులు ఎంతో మంది పాఠశాలల్లో చేరుతున్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్తంగా 18వ తేదీ వరకు సర్వే చేపట్టి బడి బయట విద్యార్థులను గుర్తించనున్నారు. సెలవు దినాల్లో మినహాయిస్తే పని దినాల్లో సర్వే విజయవంతంగా పూర్తిగావించాలి. 14 ఏళ్లలోపు పిల్లలు కొంత మంది బాల కార్మికులుగా మారుతున్నారు. పరిస్థితుల దృష్ట్యా ఎక్కడో ఒక చోట పనిచేస్తున్నారు. హోటళ్లు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు, మెకానికల్ షాపులు, వ్యవసాయ పనుల్లో ఉన్న బాల కార్మికులను సైతం పాఠశాలల్లో చేర్పించేలా చూడాల్సి ఉంటుంది. 1986, డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం బాలకార్మికులకు సంబంధించి చట్టం చేసింది. పిలలు ఎవరినీ పనిలో పెట్టుకోవద్దని, ఎవరైనా పనిలో పెట్టుకుంటే సదరు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చు.

అయినప్పటికీ అక్కడక్కడా కొందరు పిల్లలు బాల కార్మికులుగా వివిధ పనులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో తల్లిదండ్రులను చైతన్యపరచి విద్యార్థులు చదువుకుంటే భవిష్యత్ ఎలా ఉంటుందో తెలియజేసి బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ఒకవైపు విద్యాశాఖ అధికారులు, మరో వైపు సిఆర్‌పిలు కృషి చేస్తున్నారు. సర్వే పూర్తి కాగానే నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించిన వారిని తిరిగి విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలకు రప్పించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# అన్ని రకాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8:**

అన్ని రకాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ది చూసి ఆకర్షితులై అన్ని పార్టీల నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. అభిమానంతో పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా చూసుకుంటానని, అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆర్.వెంకటరెడ్డి, జావీద్‌పాషా, హర్షవర్ధన్, శ్రీను, గణేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

(మొదటి పేజీ తరువాయి..)

దేశవ్యాప్తంగా కెసిఆర్ పరిపాలన కోసం తెలంగాణ చుట్టుపక్క రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తుంటే గిట్టని కేంద్ర ప్రభుత్వం కెసిఆర్ పాలనను ఎద్దేవ చేస్తూ కక్షపూరిత దోరణి తెలంగాణ పై అవలంబిస్తుందన్నారు. రాష్ట్రాపొట్టగొట్టి నిధులు ఇవ్వకుండా మోడి పైశాచికంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిండు కానీ అమలు చేయలేని భారతదేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించగానే భయంతో వనికిపోతూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాట్లాడుతూ మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు బునాధిగాని కాల్వ ద్వారా, బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించి అభివృద్దిలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచుతానని అన్నారు. 22 ఏళ్ల టిఆర్ఎస్ ప్రస్థానం దేశంలో బిఆర్ఎస్‌గా విరజిల్లబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, ఎంపిపి అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ తిపిరెడ్డి సావిత్రి మేగారెడ్డి, మార్కెట్ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, పలు మండలాల జెడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్‌లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజి మార్కెట్ చైర్మన్ మహేందర్ నాథ్, రైతుబంధు కోఆర్డినేటర్ మేగారెడ్డి తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణే ధ్యేయంగా దూసుకుపోతున్న కెసిఆర్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి..)

తెట్టెకుంట గ్రామాలలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయితీ భవనాలకు శంకుస్థాపన చేశారు. కొత్తపేటతండా, గోన్యాతండా, కెజెఆర్ కాలనీ, కేతావత్‌తండా, భిలావర్‌పూర్, బాలాజీనగర్, కేశవాపురం, మాన్‌తండా, నూనావత్‌తండా, లావూరిభీక్యతండా, తెట్టెకుంట, జ్యైత్రాంతండాలలో ఎస్‌డిఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.2కోట్ల 60లక్షల నిధులతో పలు సిసిరోడ్ల నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో దేశమే తొంగి చూసేలా అనేక పథకాలతో అభివద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇచ్చిన హామీలకంటే ఎక్కువగా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వం తమదేనన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించి జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలితాహాతీరాం,ఎంపిపి ధీరావత్ నందినిరవితేజ,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వర్లుగౌడ్, పడిగపాటి కోటిరెడ్డి, భైరం గోపి, దత్తునాయక్,ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయానికి పోటెత్తిన భక్తజనం

**-కన్నులపండువగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో నిండిపోయింది. దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామనామంతా మారుమ్రోగింది. అనేక మంది దంపతులు శ్రీస్వామి వారి ఆర్జిత సేవల్లో పాల్గొని తరించారు. అభిషేకం, గోత్రనామార్చనలు చేయించుకున్నారు. అనంతరం శ్రీస్వామి వారి నిత్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా దేవస్థాన ప్రాంగణంలోని భద్రమహర్షి దేవాలయం, శ్రీలక్ష్మీతాయారమ్మతల్లి, శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సామాజిక సేవా కార్యకర్తకు పురస్కారం



*మోత్కూర్, జనవరి 08 ప్రభాతవార్త:*
మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన చేతరాసి అంజయ్య, రెడ్‌క్రాస్ సంస్త సభ్యులు సామాజిక సేవలో బాగంగా వివిద కార్యక్రమాల్లో నిర్విరామంగా కృషి చేసినందుకుగాను పుడమి సాహితివేధిక తెలంగాణ వ్యవస్థాపక అద్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి ఆద్వర్యంలో పురస్కారాన్ని ఆదివారం అందజేశారు. చిట్యాల మండలం రాజేశ్వరీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమాల్లో బాగంగా గత 10 సంవత్సరాలుగా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా రక్తదాన శిభిరాలు, చలివేంద్రాలు, పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి చేయుటలో సహకరిస్తూ జనవిజ్ఞన వేధిక సభ్యులుగా ఉండి ఆయన చేస్తున్న పలు సామాజిక సేవలను గుర్తించి పుడమి సాహితి వేధికవారు జాతీయ విశిష్ట సేవా పురస్కారం శ్రీనాథ మహాకవి వంశీకులు కావురి శ్రీనివాస్ శర్మ, ఏనుగు శివరామ ప్రసాద్, చిలుముల బాల్‌రెడ్డి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ డి.లక్ష్మినర్సింహారెడ్డి, చింతల విజయ్‌బాస్కర్‌రెడ్డి, ప్రజాభారతి గౌరవ సలహాదారులు ఎస్ఎన్ చారి, నర్సిరెడ్డి, జహంగీర్, యుటిఎఫ్ జిల్లా నాయకులు మెతుకు సైదులు, ఏ.వెంకటాచారి, ఉప్పలయ్య, ఏ.సుబ్రమణ్యాశర్మ, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, జనవరి 08 ప్రభాతవార్త:*



మండలంలోని తుర్కలాషపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంలో చనిపోయిన బద్దుల బుచ్చయ్య కుటుంబానికి స్థానిక ఎంపిటిసి కొర్న నరేష్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ నిరుపేదలను కష్టకాలంలో అక్కున చేరుకోవడానికి గత నాలుగేళ్లుగా అపన్నహస్తం అందివ్వడానికి ముందుకు వస్తున్న ఎంపిటిసి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నగాని అంజయ్య, కొర్న దావిద్, బోనాసి నాగన్న, పురుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉర్సు ఉత్సవాలు



*బీబీనగర్, జనవరి 08 ప్రభాతవార్త:*
మండలంలోని వెంకిర్యాల గ్రామంలో అజ్రత్ జిందేష మదాహర్ వలి ధర్నా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్, రైతు సమన్వయ కమిటి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సర్పంచ్ అరిగె సుదర్శన్, దర్గా కమిటి అధ్యక్షులు షేక్ హుస్సేన్, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు సోం రమేష్, గోడల్ల బాల్‌రాజ్‌గౌడ్, చోటు, మహ్మద్ అజీ తదితరులు పాల్గొన్నారు.

**కోలాటం మహిళలకు ఆర్థిక సహాయం...**

జంపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు కోలాటం నేర్చుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముడావత్ వాణి వీరు నాయక్, బిఆర్ఎస్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**క్రికెట్ క్రీడలు ప్రారంభం...**

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ప్రతీఏడు నిర్వహించే క్రికెట్ పోటీలను ఈ సంవత్సరం ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*మోత్కూర్, జనవరి 08 ప్రభాతవార్త:*



మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆద్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్, జెడ్పిటిసి గోరిపల్లి శారత సంతోష్‌రెడ్డి, శ్రీరాముల అయోధ్య, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, ఎంపిపి రచ్చ కల్పన లక్ష్మినర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మండలపార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పైళ్ళ



*బీబీనగర్, జనవరి 08 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, చింతల కిష్టయ్య, కిరణ్, గుంటిమీది అండాలు అశోక్, కొలను దేవేందర్‌రెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడి , జక్కి వెంకటేశ్, జంగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి రూరల్, జనవరి 08 ప్రభాతవార్త :*



మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండాల రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పైళ్లా ఫౌండషన్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయాన్ని ఇవ్వగా వారి కుటుంబానికి సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు వాకిటి బాల్‌రెడ్డిలు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి, మునుకుంట్ల దేవేందర్, కాసుల వీరేష్, శివశంకర్, హరిప్రసాద్, సుమన్ మల్లేష్, పాండాల అశోక్, వెంకటేశ్, కొయ్యడి సత్తయ్య, లింగాల నరసింహ, మధు, దోసపాటి కృష్ణ, కానుగు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి




*చౌటుప్పల్, జనవరి 8 ప్రభాతవార్త*
నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా తీసుకుని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక బాలనర్సింహా, బడుగు శ్రీరాములు, గోశిక స్వామిలు అన్నారు. స్థానిక పద్మశాలి యువజన సంఘం భవనంలో స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్వీజ్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, గోలి శ్రీనివాస్ తదితరులున్నారు.

# డిఎస్‌పి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

*చౌటుప్పల్, జనవరి 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యా స్థాపనే లక్ష్యంగా డిఎస్‌పి రాష్ట్ర అద్యక్షులు డా॥విశారదన్ మహారాజ్ చేపట్టిన పాదయాత్ర 6 వేల కిలో మీటర్లు చేరుకుంది. 25 జిల్లాల్లో 10 వేల కిలో మీటర్ల పాటు చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా డిఎస్‌పి కార్యకర్తలు ఆదివారం చౌటుప్పల్‌లో సంతకాల సేకరణ చేపట్టారు. డిఎస్‌పి అశోక్, గాలయ్య, నర్సింగ్, నరేందర్, సాయికుమార్, నరేందర్, నరేష్, శ్రీకాంత్, హిందు, చరణ్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, లింగస్వామి, హరికృష్ణ, తరుణ్ తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ, ఆనంద, ఆత్మీయ సమ్మేళనం

మోతె, జనవరి 08, (ప్రభాతవార్త):

నాయకన్‌గూడెం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాలలో 1987/1988 విద్యా సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని మామిల్లగూడెం, గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం నందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల తరువాత బాల్య మిత్రులు అందరూ ఒకే వేదికపై కలవడం, ఒకే బడిలో చదువుకొని అల్లరి చేష్టలు, తీపి, జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆత్మీయ పలకరింపులతో ఉత్సాహంగా గడిపిన మధుర క్షణాలు ఒకింత ఆనందోత్సాహాన్ని కలిగించాయి. అనంతరం చదువు నేర్పిన గురువులకు పూల మాలలు వేసి శాలువాలు కప్పి, బొకేలు, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.



అనంతరం పూర్వ విద్యార్థులు వారి వారి జీవిత స్థితిగతులను, పిల్లలు వివిధ రంగాలలో స్థిరపడిన వివరాలు వేదికపై ఒక్కరొక్కరుగా వివరించారు. చదువు నేర్పిన గురువులు శేఖర్‌రెడ్డి, యాదగిరి రావు, బుచ్చయ, దేవదానం, శ్రీనివాస బట్టాచార్యులు మాట్లాడుతూ తాము ఆదివారం మీతో గడపడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లలతో పాటు మిమ్మల్ని కూడా తమ పిల్లలుగా భావించి విద్యా బుద్ధులు నేర్పించామని, మా విద్యార్థులు స్థిరపడి వాళ్ల పిల్లలు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెబుతుంటే మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి సహకరించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు యల్లయ్యచారి, జానీమియా, ప్రేమ్, మధుసూదన్‌రెడ్డి, గోదాలక్ష్మారెడ్డి, మొక్క శ్రీను, బచ్చు శ్రీను, చిన్న రామకోటయ్య, గోపాల్‌రెడ్డి, వాణిశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంటు శేఖర్ మృతి పార్టీకి తీరలిలోటు

పెన్‌పహాడ్, జనవరి 08, (ప్రభాతవార్త):



మండల పరిదిలోని అన్నారం బ్రిడ్జి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు బంటు శేఖర్ మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. ఆదివారం అన్నారం గ్రామంలో బంటు శేఖర్ దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ, స్నేహితుల తరపున మృతుని పిల్లల పేరు మీద రూ.1,00,000 ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలి పిచ్చయ్య, ముత్తినేని శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు కోన వెంకన్న, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, నకిరేకంటి వెంకన్న, బొమ్మకంటి కృష్ణ, చెరుకు ఉపేందర్, లింగారెడ్డి, దేవయ్య, సతీష్, శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మండల గౌడ జన హక్కుల పోరాడ సమితి అధ్యక్షులుగా మామిడి

మోతె, జనవరి 08, (ప్రభాతవార్త):

మండల గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా ఉర్లగొండ గ్రామానికి చెందిన మామిడి సీతారాములుగౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యేలి కట్టే విజయ్‌కుమార్‌గౌడ్, ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణగౌడ్, కోదాడ డివిజన్ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో గౌడ జన హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సోమగాని సోమేష్‌గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి ఉపా ధ్యక్షులు, చౌగాని శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి విజయ్



కుమార్ గౌడ్, ఉప్పలిగౌడ్, సొనయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, వెంకటనారాయణ, గుణగంటి శ్రీనివాస్, జలందర్, కాశయ్య, కమలాకర్, పుల్లయ్య, చింతలపాటి రవి, శ్రీనివాస్, సుధాకర్, కిరణ్ పాల్గొన్నారు.

# ఓపెన్ అడ్మిషన్లకు చివరి అవకాశం

అర్వపల్లి, జనవరి 08, (ప్రభాతవార్త):

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు అర్వపల్లి ఉన్నత పాఠశాలలో స్వీకరిస్తున్నామని పాఠశాల కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, సహాయ కోఆర్డినేటర్ సైదిరెడ్డి మల్లారెడ్డిలు తెలిపారు. పదో తరగతి లోపు చదువును మధ్యలో మానేసిన వారు రికార్డు సీటు, ఆధార్‌కార్డు, పాస్ ఫోటోలతో అడ్మిషన్లు పొందవచ్చని, ఇంటర్ అడ్మిషన్ పొందేవారు పదో తరగతి మెమో, టీసీ, ఆధార్ కార్డ్, ఫోటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. చివరి అవకాశంగా జనవరి 9 నుండి, జనవరి 13లోపు అర్వపల్లి ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, వివరాలకు 9848847273 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# వార్డు కమిటీలను బలపరచాలి

**పుట్ట మల్లేష్**

ఆలేరుటౌన్, జనవరి 08, (ప్రభాతవార్త):

వార్డు కమిటీలు బలోపేతానికి ప్రతి కార్యకర్తలు పనిచేయాలని భారత రాష్ట్ర సమితి ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కెజెఆర్ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో గల 12 వార్డులలో ప్రతి నెల వార్డ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, వార్డులలో భారత రాష్ట్ర సమితి చేస్తున్న పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తారు. అన్ని రకాల పథకాలు అర్హులకు చేరే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, చింతకింది



మురళి, ఆడెపు బాలస్వామి, మదని పీలిప్, డాక్టర్ మురహరి కౌన్సిలర్లు నరసింహులు, కందుల శ్రీకాంత్, బేతి రాములు, వివిధ అధ్యక్షులు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

శాలిగౌరారం, జనవరి 08 (ప్రభాతవార్త)



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి క్రమశిక్షణతో ఎదగాలని లయన్స్ క్లబ్ డిస్టిక్ ఫాస్ట్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాధారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను దాత గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల మంజుల చంద్రమౌళితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బద్దకం విడనాడి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయాలను తూచా తప్పకుండా పాటించి అనుకున్న లక్ష్యాలను చేరాలన్నారు. శాలి గౌరారం లయన్స్ వారు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి, క్లబ్ సభ్యులు గుండ్ల రామ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, చిర్రబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు చింతల శంకర్, తోటకూరి వంశీ, ఉపాధ్యాయులు గంగాధర్ పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత దూడల వెంకటేశ్‌కు సన్మానం

ఆలేరుటౌన్, జనవరి 08, (ప్రభాతవార్త):



పట్టణానికి చెందిన దూడల వెంకటేష్ అత్యుత్తమ జాతీయ అవార్డు పొందిన సందర్భంగా ఫ్రెండ్స్ సొసైటి, సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దూడల వెంకటేశ్‌కు జాతీయ అవార్డు రావడం ఆలేరుకు గర్వకారణమని, ఈ అవార్డు ఆయన కృషికి నిదర్శనమని, ఇలాంటి అవార్డులు ఇంకా సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండి జైనోద్దీన్, జూకంటి శ్రీదర్, అమర ఉపేందర్, పత్తి రాములు, ఎలుగల రాము, ఎండీ గౌస్, అబ్దుల్ ఘని, పాకాల జానకిరామం, పొన్నం బాలయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాసౌర యాగం

అర్వపల్లి, జనవరి 08, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయంలో ఆదివారం మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం అర్చన అలంకరణ నిర్వహించారు. ఆదివారం కావడంతో క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చేత వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



# ఈ నెల 11న నేరేడుచర్లలో ముగ్గుల పోటీలు

నేరేడుచర్లటౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)

ఈనెల 11న ఉదయం 10 గంటలకు నేరేడుచర్లలోని వెంకటరామా థియేటర్ సమీపంలో వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత ఆదివారం తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు, పాల్గొన్న మహిళలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు ఆసక్తి గల మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 42 ఏళ్ల కలయిక అవధుల్లేని ఆనందం...

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ రూరల్, జనవరి 08 (ప్రభాతవార్త)



అన్ని ఉన్నప్పుడు ఏమీ లేనప్పుడు ఎల్లప్పుడూ వెంట ఉండేవాడు ఒక స్నేహితుడు మాత్రమేనని అంటున్నారు 1980–81 ఉన్నత పాఠశాల బ్యాచ్ పూర్వ విద్యార్థులు. ఆదివారం స్థానిక గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి మధురస్మృతులను అందరు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు 42 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో, ఇతర దేశాల్లో సైతం ఉన్న 150 మంది మిత్రులు కలిసి తమ గత స్మృతులను గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. కాగా వారిలో ఉన్నత స్థాయిలో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ సెక్రటరీ రాజశేఖర్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్‌నాయక్, ఎలక్షన్ కమీషన్ ఆఫీసర్ పద్మకుమారి, డిఎస్పీ వెంకటరమ నర్సింహరావు ఇంకా అనేక మంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, జనవరి 08 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం ముకుందాపురం గ్రామానికి చెందిన పోలిశెట్టి ప్రసాద్ 8వ నెల మాసికం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని అనాథలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో తాను ఇచ్చిన పిలుపు మేరకు నెలలో 20 రోజులకు పైగా దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఇందిర, హరిసాయి, మురారిశెట్టి చంద్రయ్య, హైమావతి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కొండ్రు గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘర్షణ సభకు తరలిన నాయకులు

నడిగూడెం, జనవరి 08 (ప్రభాతవార్త)



హైద్రాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్మిక, కర్షక, రైతు సంఘర్షణ సభకు మండల కేంద్రమైన నడిగూడెం నుండి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు తరలివెళ్లారు. గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టి నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల, రైతుల సమస్యల పరిష్కారంలో పాలకులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు సయ్యద్ హుస్సేన్, జానీ, సుభాని, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ యువత ఉన్నత లక్ష్యాలు సాధించాలి

కోదాడ రూరల్, జనవరి 08 (ప్రభాతవార్త)



యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానంలో యాదవ ఉద్యోగుల సంఘం, అఖిల భారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లింగమంతుల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు సామాజికంగా, రాజకీయ ంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. యాదవ కులస్తుల సంక్షేమానికి తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. ఐక్యంగా ఉ ండి యాదవ కులస్తులు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అన్ని రంగాల్లో యాదవుల అభివృద్ధికి నా వంతు కృషి ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో యాదవులు అనుచరులుగా కాకుండా సహచరులుగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, శ్రీ కృష్ణ యాదవ్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్‌యాదవ్, పోలబోయిన నర్సయ్యయాదవ్, శీలం సైదులు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టపల్లి రాము యాదవ్, బొబ్బల గోపాలకృష్ణ యాదవ్, బయ్య మల్లికార్జున్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, మర్యాద ఉపేందర్‌యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ కోడి సైదులు, ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా పనిచేయాలి

మునగాల, జనవరి 08 (ప్రభాతవార్త)

భవన నిర్మాణ కార్మికులంతా సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా ఐక్యంగా పనిచేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి నిర్మాణ రంగ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క మేస్త్రీ గదికి రూ. 200 చొప్పున సంఘానికి చెల్లించాలని, గ్రౌండ్ ఫ్లోర్ వరకు సుమారు 250 గజములలో యూనిట్‌కు రూ. 300 చొప్పున నిర్ణయించినట్లు తెలిపారు. ఎలివేషన్స్ కేర్ సంబంధం లేదని, అదనపు రేటు తీసుకోబడునని, ముగ్గు పోసిన వెంటనే అగ్రిమెంట్ కాగితం సంఘానికి చూపించాలన్నారు. ఒక మేస్త్రీ ముగ్గు పోసిన దానికి వేరే మేస్త్రీ పోతే రూ. 50 వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ రేట్లు రె ండు స ంవత్సరాలకు అమలులో ఉంటుందని, తీర్మానాన్ని ఎవరు అతిక్రమించినా సంఘపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ



కార్యక్రమంలో పల్లపు శ్రీను, ఒగ్గు సైదులు, వల్లెపు శ్రీను, వీరయ్య, మల్లికార్జున్, దస్తగిరి, మామిడి నాగేంద్రబాబు, భాషా, జానీభాషా, అల్లి నాగరాజు, కోలా ఆంజనేయులు, మండవ నాగేశ్వరరావు, అయ్యన్న, సురభి రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

కోదాడ టౌన్, జనవరి 08 (ప్రభాతవార్త)

స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఆదివారం గ్రూప్స్, ఎస్ఐ, కానిస్టేబుల్, జ్యుడీషియల్ ఉద్యోగాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కెఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ అందె సత్యం, మంత్రిప్రగడ భరతారావు, ఎస్వీ విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు, కెఎస్ఎం కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పొందూరు ప్రభాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అందె సత్యం మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం వలన సాఫ్ట్‌వేర్ రంగంలో, ప్రైవేట్ సెక్టార్‌లో ఉన్న ఉద్యోగస్తులను తొలగిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఉద్యోగానికి భద్రత లేదన్నారు. దీంతో ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎలా సాధించాలనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. పట్టుదల ఉంటే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని మంత్రిప్రగడ భరతారావు అన్నారు. మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ



కార్యక్రమంలో ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొబ్బిలి రామకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, బడుగుల సైదులు, రామనర్సయ్య, విద్యార్థులు, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనంతారావు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుదొడ్డి రామారావు ఆశయాలు ఆదర్శం కావాలి

మునగాల, జనవరి 08 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు దివంగత బహుదొడ్డి రామారావు 19వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు పుల్లయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహుదొడ్డి రామారావు గ్రామ సర్పంచ్‌గా, పరపతి సంఘ చైర్మన్‌గా, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్‌గా సుదీర్ఘకాలం సేవలందించారన్నారు. అంతే కాకుండా అప్పటి పాత హుజూర్‌నగర్ తాలూకాలో సిపిఎం నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారన్నారు. ప్రస్తుతం యువతరం ఆయన ఆశయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నందిగామ సైదులు, పోటు పుల్లయ్య, రేఖ లింగయ్య, వల్లెపు చిన్న సైదులు, ముల్కలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, రావులపెంట వెంకన్న, ముల్కలపల్లి సైదులు, రావులపెంట బ్రహ్మం, ఇంటూరి హుస్సేన్, నందిగామ చినరాములు, యల్లావుల సైదులు, మామిడి లింగయ్య, అత్తర్ భాష, రావులపెంట అంజయ్య, లింగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

*కోదాడ రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*

వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ కోదాడ నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా సంస్థలను స్థాపించిన మహనీయుల ఆలోచనలు అభినందనీయమన్నారు. తోటి వారికి ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో 1996లో మొదలైన వాసవి క్లబ్ సంస్థ నేడు వేలాది మంది సభ్యులతో అభివృద్ధి చెందడం గర్వకారణమన్నారు. ప్రతి వ్యక్తి పేదవాడిగా పుట్టడం తప్పు కాదని, పేదవానిగానే చనిపోవడం సరికాదన్నారు. నూతన కార్యవర్గం గత కార్యవర్గం కన్నా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. వాసవి వనితా క్లబ్‌కు తన వంతు సహకారం అందిస్తానన్నారు. కాగా కోదాడలో వాసవి క్లబ్ కార్యాలయ భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేయగా



తప్పకుండా స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కోదాడ వాసవి భవన్‌కు లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. మరో ముఖ్య అతిథి జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ నేడు సామాజిక సేవా కార్యక్రమాల్లో జాతీయ స్థాయిలో పేరు సాధించిందన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్ దాతృత్వంతో ఏర్పాటు చేసిన వెట్ గ్రైండర్‌ను పేద మహిళలకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈసీ ఆఫీసర్ అయితా రాములు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. వాసవి క్లబ్ లక్ష్యం సేవా దృక్పథం అన్నారు. వాసవి క్లబ్ అన్ని రంగాల్లో బలోపేతం కావాలన్నారు. జిల్లా గవర్నర్ వంగవీటి గురుమూర్తి నూతన కార్యవర్గ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీలు విజయశేఖర్, జగిని ప్రసాద్, వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్, మాజీ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, యర్రా శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, పబ్బా గీత, యాదా రాణి, ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్

*నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త*



బోద వ్యాధికారక మైక్రో ఫైలేరియా క్రిములను గుర్తించేందుకు మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం రాత్రి త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. వీటిని పరిశీలన నిమిత్తం పంపినట్లు తెలిపారు. రాత్రి పూట బోదవ్యాధిగ్రస్తుల సమీప ఇండ్ల చుట్టూ ప్రత్యేక నమూనాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, అంజయ్య, కళావతి, విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

*అనంతగిరి, జనవరి 08 ప్రభాతవార్త*

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కల్లు గీత కార్మికులకు మంజూరైన నూతన లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో గీత కార్మికుల లైసెన్స్ కొరకు ఎన్నో వ్యయ ప్రయాసలు పడే వారని, నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రోత్సాహంతో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో తాను అర్హులైన గీత కార్మికులందరికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ లైసెన్స్‌లు మంజూరు చేయిస్తున్నానన్నారు. గత 30 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు నిరంతరాయంగా తన వంతు సేవ చేస్తున్నానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం గీత కార్మికులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనను గ్రామస్తులు ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య



గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయ్యాల వీరయ్య, గౌడ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రాములు, ఉపాధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి సైదమ్మ, అలవాల వీరయ్య, యూత్ అధ్యక్షుడు ఉయ్యాల నవీన్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక

*చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*



మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశం శనివారం రాత్రి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చొల్లేటి సాయిరాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చుక్క గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కోనేటి కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు అశోక్, కార్యదర్శి దేశపాక మధు, వార్డు సభ్యులు మామిడి నగేష్, సీనియర్ నాయకులు శిరస్సు ముత్యాలు, ఇద్దయ్య, బోయ లింగస్వామి, నరేష్, భూషి, శేఖర్, ఎల్లయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ కింద నేరడ పాఠశాల ఎంపిక

*చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*

జాతీయ నూతన విద్యా విధానం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకానికి చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపికైందని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న వంటశాల, గతంలో ఏర్పాటు చేసిన నీటి ఇంకుడు గుంతలు, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, సేఫ్టీ ప్లగ్స్, భోదన వసతి ప్రాంగణం, పాఠశాల పరిసరాల పరిస్థితులు, అప్లికేషన్స్‌తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పూర్తి స్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ పాలసీ లక్షణాలు సాధించే దిశగా పీఎం శ్రీ యోజనలో దేశ వ్యాప్తంగా 14500 పాఠశాలలను పీఎంశ్రీ యోజన పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ఈ పథకంలో పాఠశాలలోని డిజిటల్ భోదనా పద్ధతితో పాటు ప్రయోగశాల, గ్రంధాలయంతో పాటు, క్రీడా సౌకర్యాలతో పాటు ఆధునిక మౌళిక వసతులు కల్పించనున్నారని తెలిపారు. ఈ పథకంలో చిట్యాల కాంప్లెక్స్ పరిధిలోని ఈ పాఠశాల ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, బైరెడ్డి మధుమతి, సిఆర్‌పి జాన్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి తండ్రి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 21 నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. మొదటి బహుమతిని మర్రిగూడ తూర్పు తండా జట్టు గెల్చుకుంది. రెండవ బహుమతిని నిర్వాహక జట్టు గెల్చుకుంది. మొదటి బహుమతి కింద రూ. 20600, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 5116 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను వంశీ గెల్చుకున్నారు. వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పిట్టల శ్రీనివాస్, కొల్కులపల్లి యాదయ్య, దేవరకొండ సత్తయ్య, పగడాల యాదయ్య, పంతంగి సుధాకర్, మహేశ్వరం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి దీక్షలు ప్రారంభం

*శాలిగౌరారం, జనవరి 08 ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రామానుజపురం గ్రామంలో శివరాత్రి దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో మాలలను ధరించి మండలం రోజుల పాటు కాషాయ దుస్తులు ధరించి దీక్షలో నిమగ్నమై స్వామి వారికి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు శేఖర్‌రెడ్డి, యాస శంకర్‌రెడ్డి, మల్లారెడ్డి, మధు, యాదగిరి, సాయి తేజ, జై పాల్, శశిపాల్‌రెడ్డి, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ఆత్మకూర్ఎస్, జనవరి 08, (ప్రభాతవార్త):**

బైక్ పై వస్తూ బొలెరో వాహనానికి ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సామ వెంకటరెడ్డి జానమ్మల కుమారుడు సామ సతీష్ వయసు 28 స్థానిక పెట్రోల్ బంకులో బైక్లో పెట్రోల్ కొట్టించుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న ఫెర్టిలైజర్ షాప్లో ఎరువుల బస్తాలు వేసుకొని బొలెరో రోడ్డు పైకి రాగా బైక్పై వెళ్తున్న సతీష్ బొలెరోను గమనించకపోవడంతో బైకు బొలెరో కిందికి దూసుకు వెళ్లింది. దీంతో సతీష్ తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృత దేహం మార్చురిలో ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతుని తండ్రి వెంకటరెడ్డి భార్య రెండు



సంవత్సరాల క్రితం మృతి చెందింది. వెంకటరెడ్డికి తన కుమారుడు సతీష్ చేదోడు వాదోడుగా ఉండేవాడు. సతీష్ మృతితో వెంకటరెడ్డి ఒంటరి వాడయ్యాడు. సతీష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మధ్యాహ్నం సుమారు 2 గంటలకు ప్రమాదం జరిగిన సాయంత్రం వరకు పోలీస్లు సంఘటన స్థలానికి చేరుకోలేదని స్థానికులు తెలిపారు. ఎస్ఐ యాదవేందర్రెడ్డిని వివరణ కోరగా ప్రమాదం గురించి సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్ సమాచారం ఇచ్చారని, మృతుని బంధువులు పిర్యాదు చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

**తాడోజు వాణి శ్రీకాంత్రాజు**

**నూతనకల్, జనవరి 08, (ప్రభాతవార్త):**



మండల కేంద్రానికి చెందిన చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల యలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్రాజ్ పార్థివ దేహాన్ని ఆదివారం సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల పరామర్శించి 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడిగా నియామకం

**జలగం మల్లేష్గౌడ్**

**ఆత్మకూర్ఎస్, జనవరి 08, (ప్రభాతవార్త):**



గౌడజన హక్కుల పోరాట సమితి ఆత్మకూర్ ఎస్ మండల నూతన అధ్యక్షుడిగా జలగం మల్లేష్గౌడ్ ఆదివారం నియామకం పత్రాన్ని జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ చేత అందుకున్నారు. అనంతరం మల్లేష్గౌడ్ మాట్లాడుతూ నా పదవికి ఎల్లప్పుడూ కృషి చేస్తనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం సీనియర్ నాయకులు అబ్బగాని బిక్షంగౌడ్, గైడ సంఘం ముఖ్య నాయకులు గుణగంటి బిక్షంగౌడ్, గుండ లింగయ్యగౌడ్, గిలకత్తల ప్రవీణ్గౌడ్, అబ్బగాని లింగయ్య, రమేష్గౌడ్, గునగంటి జానయ్య, వెంకటనర్సు గౌడ్, పొన్నం శ్రీను, బట్టిపెల్లి వెంకన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త**



2004-05 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తిరుమలగిరిలో 10వతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వ ంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. చిన నాటి మిత్రులు కలుసుకొని ఆనందంతో చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. గురువులకు సన్మానం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సరస్వతి మాత చిత్ర పటాలకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూరాకుల మల్లయ్య, ఉపేందర్, సిహెచ్.శిరీష, ఒర్సు మంగమ్మ, మధు, ఆమనగంటి సైదులుతోపాటు గురువులు సత్యనారాయణ, సురేష్, వెంకటనారాయణ, మల్లయ్య, రఘుపతి, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, శ్రీనివాస్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ యజమాన్యానికి నోటీసులు

**రాజాపేట, జనవరి 08, (ప్రభాతవార్త):**

రాజాపేట మాంటిస్సోరీ హైస్కూల్ మేనేజ్మెంట్, ఎస్ఎస్సీ పరీక్ష రుసుమును అదనంగా వసూలు చేయడం గురించి హైదరాబాద్ వినియోగదారుల హక్కుల సంస్థ పిర్యాదు చేశారని, రాజాపేట మండల విద్యా అధికారి సమర్పించిన విచారణ నివేదిక ప్రకారం, యాజమాన్యం విదార్థుల నుండి అదనపు ఎస్ఎస్సీ పరీక్ష రుసుము రూ.1200 చొప్పున వసూలు చేసినట్లు నిరూపించబడగా, ప్రభుత్వం పరీక్షల డైరెక్టర్ జారీ చేసిన సూచనలను ఉల్లంఘించినందుకు రాజాపేట మాంటిస్సరీ హైస్కూల్ మేనేజ్మెంట్పై అవసరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి నిర్ణయించారు. వారిపై శాఖపరమైన చర్యలు ఎందుకు ప్రారంభించకూడదో కరస్పాండెంట్, మాంటిస్సరీ హెచ్ఎస్, రాజాపేట్ రసీదు పొందిన తేదీ నుండి 5 రోజులలోపు కారణాన్ని చూపవలసిందిగా శనివారం షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## ఘనంగా ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త**



తెలంగాణ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ మేడే రాజీవ్సాగర్ జన్మదిన వేడుకలను జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి మండలకేంద్రంలోతెలంగాణ చౌరస్తా వద్ద ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో గల ఫాతిమామాత కరుణాలయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాగృతియూత్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి సతీష్రెడ్డి మాట్లాడుతూ కష్టం, కార్యసిద్ధితో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని ఎదిగిన వ్యక్తి రాజీవ్ సాగర్ అన్నారుఈ కార్యక్రమ ంలో జాగృతి నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్గఫార్, మండల నాయకులు మేడిగ నరేష్, మల్లేష్, శేఖర్, విజయ్కుమార్, నర్సింహా, నరేష్, లోకేష్, సందీప్, వికాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనానికి విరాళాల సేకరణ

**తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త**

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరిశాఖ పెన్షనర్ల సంఘ భవన నిర్మాణానికి రూ.10లక్షల విరాళం ప్రకటించడం అభినందనీయమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరిశాఖ ఆధ్వర్యంలో గొట్టిపర్తి సుదర్శన్రావు అధ్యక్షతన జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షన్దారులను ఘనంగా సన్మానించారు. పెండింగ్లో ఉన్న డిఏను వెంటనే ప్రకటించాలన్నారు. పెన్షనర్లకు హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆస్పత్రులలో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్రెడ్డి, సహాయ కార్యదర్శి పద్మారెడ్డి, తుంగతుర్తి కార్యదర్శి పుల్లయ్య, తిరుమలగిరి కార్యదర్శి నర్సయ్యతోపాటు రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ సంఘర్షణ యాత్రకు బయలుదేరిన ఆటోలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరికి 12 ఆటోలతో రవాణా రంగ సంఘర్షణ యాత్రకు ఆదివారం బయలుదేరాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు మాట్లాడుతూ.. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అడ్డ స్థలాలను ఏర్పాటు చేయాలని, పెంచిన ఫైన్ను తగ్గించాలని, మోటర్ వాహన చట్ట 2019ని సవరించాలని కేరళ రాష్ట్ర ప్రజలను కాపాడడం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం సవారి అనే యాప్ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తుందని, ఇలాంటి యాప్ను మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి కార్మికులను ప్రయాణికులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బోయిని సత్తయ్య, ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన బలరాం, ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు కట్కూరి వెంకటేశం, గుండెబోయిన రాజు, దొమ్మేటి వెంకన్న, సోమన్న, గణేష్, గుండెబోయిన కరుణాకర్, రమేష్, కాసరబోయిన శివకృష్ణ, రుక్మాదం, ఎండి చాంద్పాషా, ఎల్లేష్, రవి, దశరథ, పోచయ్య, జ్వాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

**యాదగిరిగుట్ట, జనవరి 08, (ప్రభాతవార్త):**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆదివారం మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్ కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాలతో స్వాగతం పలికిన అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు చేసి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.



## డయాలసిస్ ఏర్పాటు చేయాలి

**నేరేడుచర్లరూరల్ జనవరి 8 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని నారాయరెడ్డి, జానిమియా, కృష్ణయ్య తదితర డయాలసిస్ రోగులు కోరుతున్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, పెన్పహాడ్ తదితర మండలాలకు చెందిన డయాలసిస్ రోగులకు సౌకర్యంగా ఉండటానికి నేరేడుచర్లలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్కుమార్రెడ్డి,జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్రెడ్డిని కోరుతున్నారు. హాస్పటల్ స్థాయిని పెంచి ముగ్గురు డాక్టర్లను నియమించినందున డయాలసిస్ సెంటర్ను కూడా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత డయాలసిస రోగులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన కుందారం వీరావారి అనారోగ్యంతో మీతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మృతిని కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ర్యాకల రమేష్యాదవ్, వంకరి నారాయణ, చంద్రరెడ్డి, హరేంద్ర, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధనుర్మాస శోభాయాత్ర

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా తొ మ్మిది రకాల వాహనాలపై శోభాయాత్రను వేలాదిమంది భక్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాముననే పట్టణంలోని ప్రధాన వీధులన్నీ రంగవల్లులతో అందంగా అలంకరించారు. ఈ శోభాయాత్రలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరుడవాహనంపై సీతాలక్ష్మణసమేత రామచంద్రస్వా మి, చిన్న గరుడవాహనంపై ఉభయ దేవేరులైన రుక్మిణి సత్యభామ సమేతవేణుగోపాలస్వామి పల్లకీలో చక్రపెరుమాళ్లు, హనుమంత వాహనంపై ఆంజనేయుడు, శేషవాహనంపై శ్రీమద్రామానుజులు, కల్పవృక్ష వాహనంలో గోదాదేవి అమ్మవారు, అశ్వవాహనంపై శ్రీనమ్మాళ్వారులు, హంస వాహనంపై పేరియాళ్వార్లు, గజవాహనంపై విశ్వక్సేనుడువేంచేసి వేలాది మంది భక్తులకు దర్శనమిచా ్చరు. ప్రధాన వీధులలో 108 దివిటీలతో మహిళల హారతులు, కోలాట భజనలతో వైభవంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములుసెంటర్ వద్ద కోలాటభజనలతో, అన్నమయ్య సంకీర్తనలతో, వేదపఠనంతో ఎదుర్కోలు, తిరుప్పావై, మంగళశాసనం, మంగళహారతులు ఇచ్చారు. తిరిగి దేవేరులు దేవాలయానికి చేరుకున్న తర్వాత నీరాజన మంత్రపుష్పాలతో తీర్థప్రసాదాలు అందించారు. ఈ శోభాయాత్ర కార్య క్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఓరుగంటి నాగేశ్వరరావు, జక్కుల శంభయ్య, ఎడ్ల విజయ్, ఆలయ పాలకవర్గం, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు, పురప్రముఖులు, అధిక

## తండ్రి ఆశయసాధన కోసం తనయుడి తపన

మర్రిగూడ, జనవరి 08 ప్రభాతవార్త



మర్రిగూడ మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం కోసం ఆదివారం శ్రీకారం చుట్టారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం మర్రిగూడ బస్టాండ్‌లో నిర్మించిన దిమ్మెపై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం వ్యవస్థాపకులు పల్లె మల్లేష్, లఫంగి నర్సింహలు దిమ్మెను నిర్మించారు. కొన్ని అనివార్య కారణాలతో విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. పల్లె మల్లేష్ తనయుడు జిల్లా ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు పల్లె ప్రవీణ్‌కుమార్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆ దిమ్మెపై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం కోసం ఆదివారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొన్నేళ్లుగా జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం ఆగిపోయినందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, పందిరి వినోద్‌కుమార్, వడ్డే చంద్రశేఖర్, మహేష్, పాపయ్య, గిరి, రామస్వామి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చల్లమల్ల కృష్ణారెడ్డి

నాంపల్లి, జనవరి 08 ప్రభాతవార్త



టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఇందులో భాగంగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటుక బాలరాజుకు కిడ్నీ, హృదయ సంబంద వ్యాధితో భాదపడుతున్నందున రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మండల కేంద్రంలోని 8వ వార్డులో మహిళా బృందం కోలాట ప్రదర్శనకు కావాల్సిన మెటీరియల్‌కు రూ. 30 వేలు, అదే విధంగా సీనియర్ నాయకులు నాంపల్లి మారయ్యకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా నెమలిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆర్యోగరెడ్డికి, కామిశెట్టి వెంకటయ్య, మహ్మదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆపదలో ఉన్న ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ గ్రామీణ కళలకు ఎల్లప్పుడూ మద్దతునిస్తూ ప్రోత్సహించడంలో ముందు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము భిక్షం, గాదపాక యాదయ్య, సర్పంచ్ దామర యాదగిరి, గాదెపాక వేలాద్రి, పానుగంటి వెంకటయ్య, తిప్పన యల్లారెడ్డి, వెంకటరెడ్డి, కోరి శ్రీను, గడ్డం శ్రీను, కాటిక మహేష్, ప్రశాంత్‌కుమార్, ఎదుల్ల కోటేష్, నక్క ఉదయ్‌కుమార్, గాదెపాక నవీన్, గాదెపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు బహుకరణ

తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రజల సౌకరా ్యర్థం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను గోపాలదాస్ భిక్షం జ్ఞాపకార్ధంవారి కుమారుడు రమేష్ సుమలత సహాయంతో బెంచీలు వేయడ జరిగింది. వారికి లయన్ ్సక్లబ్ తరపున కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామచంద్రంగౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో 2023 నూతన ఆంగ్ల సంవత్సరం కా ్యలెండర్‌ను తుంగుతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, జిల్లాశాఖమాజీ అధ్యక్షులు కృపాకర్‌రెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు కృష్ణమాచారి, లక్ష్మణరావు, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్లకుంట రాములు, అశోక్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.



## అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

చింతలపాలెం జనవరి 8 ప్రభాతవార్త



మండలపరిధిలోని దొండపాడు గ్రామ రెవిన్యూ సహాయకులుగా పని చేస్తున్న నన్నెపంగు తిరపయ్య (65) ఆదివారంఉదయం అనారోగ్యం కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మరణించారు. ఈయన మృతికి మండలం లోని ఆయా గ్రామాలకు సంబంధించిన రెవిన్యూ సిబ్బంది సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యుల లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా లక్ష పుష్పార్చన

మేళ్ళచెరువు జనవరి 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాలలో భాగంగా కొంకపాక వెంకటేశ్వరశర్మ సారధ్యంలో లక్ష నామాలతో లక్ష పుష్పాలతో లక్ష పుష్పార్చన మహోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు అన్నప్రసాదాలకు, నిత్య పూలకు రూ.లక్ష ఖర్చు చేసిన వెంకటేశ్వరశర్మనుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సింహాచార్యులు, తరుణా చార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, సిద్ధం వెంకటరత్నంతోపాటు 21 మంది వేదపండితులు,వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## గాయపర్చినందుకు కేసు నమోదు

నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త

మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన యాతాకుల వాలి అదే గ్రామానికి చెందిన వరికుప్పల కళింగరావును కొట్టి గాయపర్చినందుకు గాను ఆదివారం కళింగరావు ఫిర్యాధు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. కేసు విచారణ నిమిత్తం గ్రామానికి వెళ్లిన పోలీసులపై నిందితుడు వాలి దౌర్జన్యానికి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. అంతే కాకుండా బ్లేడ్‌తో శరీరంపై గాయపర్చుకోగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి నిందితుడు వాలిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి జనవరి 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్ట్ బి భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు

అడవిదేవులపల్లి,8జనవరి,(ప్రభాతవార్త):



మండలంలోని రైతులు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా పార్ట్ బిలో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో ప్రభుత్వ భూములకు మోక్షం వచ్చిందని మండల ఎంపిపి బాలాజీ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల వివాస్పద భూములలో అక్రమంగా సాగు చేసుకుంటున్న బోగస్ పట్టాలు కలిగిన భూములను పారదర్శకంగా సరేవన నిర్వహించి అర్హులైన రైతులను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. మండలంలో ప్రభుత్వ భూములు కలిగిన రైతులు పాస్ పుస్తకాలు అందక రైతుబంధు, రైతుభీమా వర్తించక ఇబ్బందులు పడుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో వారు ముఖ్యమంత్రి తెలిపారని ,దీంతో వెంటనే స్పందించిన ప్రభుత్వం రైతులకు పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని ఆదేశించారని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని అల్వాయపాలెం గ్రామంలో 145 సర్వేనెంబర్‌లోగల పారెస్టు ప్రభుత్వ భూముల మధ్య 1651 ఎకరాల భూసమస్యలను పరిష్కరించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించినందుకుముఖ్యమంత్రి కెసిఆర్‌కు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులకు ఈ సందర్భంగా బాలాజీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి కూరాకుల మంగమ్మ, చిన రామయ్య, గ్రామ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

# సమతాసైనిక్ ధళ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,8జనవరి,(ప్రభాతవార్త):



ఆల్ఇండియా సమతా సైనిక్ ధళ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్థాపించిన ఈ సంస్థను నేటికీ కొనసాగిస్తూ ప్రజలకోసంసేవ చేస్తున్న సంఘం సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ధర్మపురం శ్రీను,కంబాలపల్లి వెంకటయ్య,సంఘం నాయకులు గంజి శ్రీను, బరపటి వెంకటయ్య, గోవర్ధన్,గోపాల్,అందుగుల లక్ష్మినారి,ఎర్ర సాయి,చేపూరి,రాజేశ్, ఏకుల అంబేద్కర్,సిగ శ్రీను, నాగరాజు,ఎస్‌కెబాబా తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివీ నాన్‌టీచింగ్ వర్కర్స్ ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి

తిప్పర్తి,8జనవరి,(ప్రభాతవార్త):



కెజిబివి నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్‌టీచింగ్ వర్కర్స్ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు ఇందూరుసాగర్, సునీత అన్నారు.ఆదివారం మహాసభల పోస్టర్‌ను తిప్పర్తి మండల కేంద్రంలోని కెజిబివినందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కెజిబివిలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను పట్టించుకోవడంలేదని,చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నా గుర్తింపులేదని అన్నారు.ఏఎన్ఎంలకు 3రోజుల నైట్ డ్యూటీలను రద్దు చేసిరోస్టర్ పద్ధతిలో అమలుచేయాలని,శ్రమకు తగ్గ ఫలితంకావాలని, కనీస వేతనం 26వేల రూపాయలుఇవ్వాలని ,ఇఎస్ఐ, గర్తింపు,హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల హైదరాబాద్‌లోని సుందరయ్యవిజ్ఞాన్ కేంద్రంలో రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నట్లు, అసోసియేషన్ ఏర్పడిననాటినుండి ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొనాప్పారు.ఈ సభలకు నాన్‌టీచింగ్ వర్కర్స్ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమా, జానకమ్మ, లలిత,రాజమ్మ, సునీత, రాధ, స్వప్న, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్అసోసియేషన్ ఆర్థిక సహాయం

దేవరకొండ,8జనవరి,(ప్రభాతవార్త):



బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 15రోజుల పసికందుకు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం 13వేల రూపాలయల ఆర్థిక సహాయం అందజేశారు. చింతపల్లి మండల కుర్మేడ్ గ్రామానికి చెందిన గోరేటి నరేష్, విజయ దంపతులకు 15 రోజుల క్రితం ఆడ శిశువు జన్మించింది.కాగా ఆ పాప కొననఇన రోజులుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో పాధపడుతుండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్అసోసియేషన్ వారు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో పాప తల్లిదండ్రులకు 13వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రేవత్‌రెడ్డి, పవన్, యశ్వంత్, వేణు ఉన్నారు

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆర్‌కెఎస్ చైర్మన్ పిల్లి రామరాజు పుట్టినరోజు వేడుకలు

నల్లగొండ అర్బన్,8జనవరి,(ప్రభాతవార్త):



బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, బిసి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారి, ఉమ్మడి నల్లగొండజిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్, సీనియర్ నాయకులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు చినకరాజు చెన్నయ్య,ఉమ్మడి నల్లగొండజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరాం కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గిరిగాని భిక్షపతి, నాయకులు సరికొండ రామకృష్ణ రాజు, జిల్లా కార్యదర్శి జైలకుశ, జిల్లా బిసి విద్యార్థి విభాగం అధ్యక్షులు దొరెపల్లి నాగరాజు, నకిరేకల్ నియోజకవర్గం ప్రెసిడెంట్ పోగుల నరసింహగౌడ్, మిర్యాలగూ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కొండ జోశిబాబు, భూపతి నగేష్, బిసి సంక్షేమ సంఘం నాయకులు, యువజన, వివిధ కులసంఘాల, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ కేతేపల్లి మండల అధ్యక్షుడిగా పందిరి రమేష్ మాదిగ

కేతేపల్లి,8జనవరి,(ప్రభాతవార్త):



మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన పందిరి రమేష్ మాదిగను కేతేపల్లి మండల అధ్యక్షుడుగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందునరేష్ మాదిగ సమక్షంలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్దతకై సామాజిక ఉద్యమాల పితామహుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 28సంవత్స రాలుగా జరుగుతున్నఉద్యమాన్ని,ఎమ్మార్పిఎస్ అన్ని గ్రామాల కమిటలతో గ్రామగ్రామాన బలోపేతం చేస్తామని అన్నారు. ఎస్సీవర్గీకరణ బిల్లు సాధించేవరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని, త్వరలో ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు. తన నియామకానికి సహకరించిన నల్లగొండ ఎమ్మార్పిఎస్ నల్లగొండజిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ,వంగూరి రామన్న మాదిగ,వంగూరి ప్రసాద్ మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# బాదేపల్లి రాములు విగ్రహ ఆవిష్కరణ

చింతపల్లి,8జనవరి,(ప్రభాతవార్త):



గొడుకొండ్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్,లాలుగౌడ్‌ల తండ్రి బాదేపల్లి రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన రాములుగౌడ్ విగ్రహాన్ని ఆదివారం నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాములుగౌడ్ మృతి కుటుంబసభ్యులకు తీరనిలోటని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భారతరాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ , చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూరె లక్ష్మణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, బిల్యానాయక్, నాంపల్లి మంగల రైతు బంధు అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ ,వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రంయాదవ్,మాన బాస్కర్,అండెకార్ అశోక్,ముద్దం కృష్ణయ్య,మల్లోజు జగన్,గుండెబోయిన శ్రీశైలం,సిమర్ల శ్రీను యాదవ్, రత్నాల వేణు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

చండూరు,8జనవరి, ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా కేంద్రంలో ధళిత సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ అద్దంకి దయాకర్‌తోపాటు, పార్టీ నాయకులు కొండేటి మల్లయ్యలను గజమాలతో ఘనంగా సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధళిత సంఘాల నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటి మెంబర్ గోలి సైదులు, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు, నల్లగొండ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయ్‌కుమార్, చండూరు మండల అధ్యక్షుడు మేడిపల్లి లక్ష్మణ్, రాము, ఈద చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



కేతేపల్లి,8జనవరి,ప్రభాతవార్త:

గడపగడపకు భ్రుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంనుడి వివిద పార్టీలకు చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ పథకాలు కేసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి గులాబిపార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరినవారిలోపిఏసిఎస్ చైర్మన్ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అలుగుబెల్లి లక్ష్మి సంజీవరెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు లకపాక పెద్ద వెంకన్న, కాంచనపల్లి సత్యం, బీరవోలు గోపిరెడ్డి, ఎస్‌కె.హుస్సేన్, కొండ సుదాకర్, పాల్వాయి ప్రభాకర్; లకపాక సత్యనారాయణ, పాల్వాయి బాలనర్సు, ఎరుపుల నాగయ్య, పుల్లయ్య , తదితరులు ఉన్నారు.

## భూనిర్వాసితులకు అండగా ప్రభుత్వం

దేవరకొండ,8జనవరి,ప్రభాతవార్త:



భూనిర్వాసితులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం విరాబోయినపల్లి కెనాల్ కిందముంపునకు గురైన 32మంది రైతులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబోయినపల్లి కెనాల్ కింద ముంపునకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్మమని పేర్కొన్నారు డిండి , నక్కలగండి ప్రాజెక్టులు, లిఫ్టులు పూర్తిఅయితే అత్యధికంగా రిజర్వాయర్‌లు ఉన్న నియోజకవర్గంగా గుర్తింపు వస్తుందని తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్మమని అన్నారు. అభివృద్ధిలో సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఎంపిపి మాదవరం సునీత జనార్ధన్ రావు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, శిరందాసు కృష్ణయ్య, పిఏసిఎస్ చైర్మన్‌లు నాగార్జునరెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, తహసీల్దార్ ప్రశాంత్, పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

చండూరు రూరల్,8జనవరి,ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజి ఎంపిటిసి అవ్వారు వేణుకుమార్ అందజేశారు. గ్రామంలోని గుంటోజు సుగుణమమ్మకు 60వేలు, నారపాక సైదమ్మకు 25 వేల రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను వేణుకుమార్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు పేద ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వాలు చూడాలని, ప్రజలకోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ్య, న్యాయవాది ఉస్మాని యా జెఏసి నాయకులు బొమ్మరగోని కిరణ్, ఎమ్మార్పిఎస్ చండూరు మంల అధ్యక్షులు నారపాక ఆంజనేయులు ,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నారపాక శంకర్, ఈరటి దేవరాజు, బోయపల్లి వేణు ,తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రను విజయవంతం చేయాలి

గుండాల, జనవరి 08 ప్రభాతవార్త:



ఈ నెల 26 నుండి నిర్వహించే హాత్‌మే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికి దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయడంతో పాటు సాంకేతిక కారణాలు చూపి ఇటీవల రద్దు చేసిన పెన్షన్‌లను తిరిగి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధి జోడో యాత్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెల్లేందుకు ఏఐసిసి పిలుపు మేరకు ఈ నెల 26 నుంచి నిర్వహించే యాత్ర అంశాలను చర్చించేందుకు రేపు పార్టీ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిదులు, ముఖ్య కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా రాజీవ్‌సాగర్ జన్మదిన వేడుకలు

మోత్కూర్, జనవరి 08 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్ జన్మదిన వేడుకలు మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో తెలంగాణ జాగృతి యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కన్వీనర్ సకినాల వివేక్ పటేల్ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మోత్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్‌లను కట్ చేసి శారద క్లీనిక్‌లోని పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లను పంపిణి చేశారు. అనంతరం రోడ్డు పక్కన అనాధలకు తినే ఆహారపదార్థాలను ప్యాకెట్లను పంపిణి చేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా రాజీవ సాగర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌దాస్ ప్రకాష్, గడ్డం యాదగిరి, సునీల్, సురేష్, నవీన్, బుంగ నరేందర్, వినయ్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



సూర్యాపేట, జనవరి 08, ప్రభాతవార్త: యాదవులు అన్ని రంగాలలో రాణించాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానంలో యాదవ ఉద్యోగుల సంఘం, అఖిల భారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్లను కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాదవులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. యాదవ కులస్తుల సంక్షేమానికి తన వంతు సహకారం అన్ని వేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంయస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, శ్రీకృష్ణయాదవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామూర్తి , కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్‌యాదవ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రామంయాదవ్, గౌరవ అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్, రాష్ట్ర కన్వీనర్ బొబ్బలగోపాలకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌తోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి

నకిరేకల్,8జనవరి,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని నికరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని వీరబ్రహ్మంగారి దేవలయం వద్ద నకిరేకల్ విశ్వబ్రాహ్మణ సేవాదళ్ , కొత్తోజు నరేంద్రచారి ఆధ్వర్యంలో 80మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కి చేయాలని అన్నారు. నకిరేకల్ పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. 10లక్షలతో స్వర్ణకారుల సంఘం నూతన భవనానికి శంకు స్థాపన చేశామని, స్లాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. విశ్వ బ్రాహ్మణ సంఘంలో నిరుపేద కుటుంబానికి భూమి కేటాయిస్తామని అన్నారు. పార్టీలో చేరినవారిలో సంకోజు నర్సయ్య, నారాయణ, సంకోజు రామకోటి, ఓంకారం, కంచర్ల బ్రహ్మచారి, సంకోజు హరిబాబు, సంకోజు సతీష్, పవన్, తరుణోజు విష్ణువర్ధనాచారి, సూర్యకళ, కోతోజు వెంకటయ్య, కొత్తోజు వినోద్, గోపి, రమేష్, ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

నకిరేకల్,8జనవరి,ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఎ మ్మెల్యే చిరుమర్తి లి ంగయ్య అన్నారు. స ంక్రాంతి పండుగ స ందర్భంగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో సోమవారం జరుగనున్న కబడ్డీ పోటీల మినీ స్టే డి య ంలో మైదానాన్ని ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో కలిసి సరదాగా ఆటలు ఆడారు.

# ఉన్నత విద్యారంగంలో అస్తమించని సూర్యుడు కొండపల్లి రామానుజరావు



*కోదాడ రూరల్, జనవరి 08 (ప్రభాతవార్త)*

ఉన్నత విద్యారంగంలో అస్తమించని సూర్యుడు కొండపల్లి రామానుజరావు అని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో కొండపల్లి రామానుజరావు సంస్మరణ సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోసిన కెఆర్ఆర్ కళాశాలలో నాలుగు దశాబ్దాలకు పైగా విద్యాబోధన చేసిన ఆదర్శ గురువు రామానుజరావు అన్నారు. ఏడు దశాబ్దాల క్రితం ఆంగ్ల భాషలో ఉన్నత విద్యలు పూర్తి చేసి అధ్యాపకునిగా కెఆర్ఆర్ కళాశాలలో చేరి పదవీ విరమణ వరకు నిబద్ధతతో పనిచేశారన్నారు. వైస్ ప్రిన్సిపాల్, ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేసి కళాశాల అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచారని ఆయన సేవలను స్మరించారు. రామానుజరావు స్మృతితో సమాజాభివృద్ధికి ట్రస్టీలు ఆవిర్భవించాలన్నారు. ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ రామానుజరావు హాస్యం పండించడంలో సవ్యసాచి, భాదలో కూడా హాస్యాన్ని పండించిన గొప్ప మేధావి అన్నారు. ఆయన సహచరులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ అందె సత్యంలు ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. వృత్తిపరంగానే కాకుండా తండ్రిగా కుమారులను ఉన్నత విద్యలో స్థిరపరచి ఆదర్శ తండ్రిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా కెఆర్ఆర్ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు రూపొందించబడిన స్మృతి సంచికను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వెంకట శేషప్రసాద్, కుటుంబ సభ్యులు శారద ప్రసాద్, శివరాం ప్రసాద్, శ్రీ వాత్సవ ప్రసాద్, కెఆర్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు, అభిమానులు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం: సర్పంచ్ వెంకన్న

*మిర్యాలగూడ రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నప్పటికీ కొంతమంది రాజకీయ ఉద్దేశ్యాలతో సమస్యలు సృష్టిస్తున్నారని, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమని సర్పంచ్ దుగ్యాల వెంకన్న అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ఎద్దడి, విద్యుత్, రహదారుల సమస్యలు ఉన్నట్లు కొందరు రాజకీయ కారణాలతో ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. 2019 నుండి గ్రామంలో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎస్‌ఎఫ్‌సి, ఎస్‌డిఎఫ్ నిధులతో గ్రామంలో తాగునీటి వనరులు మెరుగుపరచడంతో పాటు అంతర్గత రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్ తదితర పనులు చేసినప్పటికీ కొందరు రాజకీయ లబ్ధిపొందేందుకు తప్పుడు ప్రకటనలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్న కొందరు కావాలని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

## టియుడబ్ల్యూజె(హెచ్-143) ప్లీనరి సమావేశాలకు తరలివెళ్ళిన జర్నలిస్టులు

*కరీంనగర్ భగత్‌నగర్, (ప్రభాతవార్త) :*

హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్లీనరీ సమావేశాలకు కరీంనగర్ జిల్లాలోని జర్నలిస్టులు తరలివెళ్లారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ప్లీనరీ సమావేశాల పోస్టర్‌ను ఆవిష్కరించి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న జర్నలిస్టుల వాహనాలను ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలో తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ - 143) నాయకులు, జర్నలిస్టులు తదితరులు తరలివెళ్లారు.

# మంగ్యానాయక్‌ను పరామర్శించిన నాయకులు

*మిర్యాలగూడ రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త)*



అనారోగ్యంతో బాధపడుతున్న మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ డి.మంగ్యానాయక్‌ని ఆదివారం ఆయన స్వగ్రామం హాజ్యాతండాలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై ఇంటికే పరిమితమైన మంగ్యానాయక్ తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు ఉండన్నారు. పరామర్శించిన వారిలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడి రవికుమార్, వివిధ పార్టీల నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, చెన్నబోయిన సైదులు, సాధినేని శ్రీనివాస్‌రావు, సత్యం, రాములుగౌడ్, జడ రాములుయాదవ్, రత్నకుమారి, చలపతిరావు, వెంకన్న, రామలింగయ్య, మంచానాయక్, రామాంజిరెడ్డి, వెంకన్న తదితరులు మంగ్యానాయక్‌ని పరామర్శించి త్వరగా కోలుకొని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

## దళిత వ్యతిరేక చర్యలు ఖండించాలి

*త్రిపురారం, జనవరి 8 (ప్రభాతవార్త)*



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక చర్యలను ఖండించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానయ్య అన్నారు. ఆదివారం స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో మాలమహానాడు అధ్యక్షులు కోడిరెక్క నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పార్టీ అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, విశ్వహిందూపరిషత్ నిరవహిస్తున్న దళిత వ్యతిరేక చర్యలను ఖండించాలన్నారు. అదే సంస్కృతి సంప్రదాయాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి జరుగుతున్న కుట్రలను లౌకిక, ప్రజాస్వామ్యవాదులు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నూనె చెన్నాలు, శివనేని ఎలక్షన్‌రావు, పద్మకార్, సైదులు, వెంకట్, కొల్లు రవి, మీసాల కోటయ్య, కొలు ల్లక్ష్మణ్, రాములు, రాము, యాదగిరి తదితరులు

# బిసిల ఐక్యతతో రాజ్యాధికారం మారం శ్రీనివాస్

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 8 (ప్రభాతవార్త)*

బీహార్ ఆదర్శంగా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు, మిర్యాలగూడ బిసి జెఎసి నాయకులు మారం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి బీహార్ రాష్ట్రంలో కుల గణన చేపట్టనున్నారని, దీన్ని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలని, కుల గణన చేపట్టడంతో ఆయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, బడ్జెట్‌లో కూడా ఆయా కులాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సులభతరమవుతుందన్నారు. మన ఓటు మనకే నినాదంతో బిసిలు ముందుకు సాగితే రాజ్యాధికారం బిసిల హస్తగమవుతుందని, అప్పుడు బిసిల అభ్యున్నతికి కావాల్సిన చట్టాలు రూపొందించుకోవచ్చునని, బడ్జెట్ కేటాయించుకోవచ్చునన్నారు. ఉద్యోగుల్లో ప్రమోషన్ల రిజర్వేషన్లు సాధించుకోవచ్చునన్నారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్

*మిర్యాలగూడ క్రైం, జనవరి 8 (ప్రభాతవార్త)*

రైలు నుండి జారిపడి అపస్మారకస్థితిలో ఉన్న యువకుడుని సర్పంచ్ కాపాడి మానవత్వం చాటుకున్నాడు. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం శబరి ఎక్స్‌ప్రెస్ రైలు నుండి రమావత్ గంగు అనే వ్యక్తి జారిపడి అపస్మారకస్థితిలో ఉండగా, అటుగా వెళుతున్న వాటర్‌ట్యాంక్‌తండా సర్పంచ్ ధారావత్ రామచంద్రునాయక్ గమనించాడు. వలిగొండలో ఉద్యోగం చేస్తున్న గంగు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారీ ఐలాపురం రైలు గేట్ సమీపంలో కదల్లేని స్థితిలో పడి ఉన్నాడు. విషయం గుర్తించిన సర్పంచ్ గంగుని పైకి ఎత్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించాడు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లాడు. చెవుల నుండి రక్తం వస్తుండగా మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయస్థితి తప్పిందని బాధితుడు ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు రాణించాలి

*పెద్దపల్లి, (ప్రభాతవార్త).*

ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను నేటి నుంచి మూడు రోజుల పాటు సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల కొండాపూర్ నిర్మల్ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో జిల్లా విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభతో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి అన్నారు. ఈ నెల 9 నుంచి 11 తేదీల్లో జరుగనున్న ప్రదర్శనకు తరలివెళ్తున్న 22 మంది విద్యార్థులు, వారి గైడ్ టీచర్లతో కూడిన ప్రత్యేక వాహనంను ఆదివారం పెద్దపల్లి విద్యా వనరుల కేంద్రం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించి పలు సూచనలు చేశారు. సాంకేతిక బొమ్మలు ప్రధాన ఇతి వృత్తంతో జరిగే ఈ రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లోని ఏడు ఉప అంశాల్లో జూనియర్ విభాగంలో జి.నితేష్, బి.రఘునాథ్, ఎం.ఇంద్రాణి, ఎన్.నిశాంత్, ఐ.రాంచరణ్, ఎ.శ్రీప్రణవి, టి.సాన్వి, సీనియర్ విభాగంలో ఎం.మనీష, టి.కావ్య, ఎండి.అల్మాజ్, షిఫా షకీల్, కె.జెస్విత, ఇ.అమూల్య, ఎ.అజయ్ నాయక్, ఎం.అన్షులు పాల్గొంటున్నారు. బోధనోపకరణాలలో ఐ.సౌమ్య, డి.కౌండిన్యలు పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనకు డి.హర్షిత, ఆర్.సందీప్, కె.ఆకాష్, సిహెచ్.అనిల్, ఎ.నీరజ్ కుమార్, మిలన్ సనాలు వారి వారి గైడ్ టీచర్లతో హాజరవుతున్నారని డిఇఒ పేర్కొన్నారు. ఈ ద్వయ ప్రదర్శనల్లో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావుతోపాటు 45 మ ంది విద్యార్థి, ఉపాధ్యాయ బృందం పాల్గొంటున్నారని డిఇఒ తెలిపారు.



# రోగులతో ఆసుపత్రి వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సూచించారు. ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. రక్త కణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండ రవీందర్‌ను జడ్పీ చైర్మన్ పరామర్శించారు. గ్రేడ్ 1 సివిల్ కాంట్రాక్టర్ గంట నర్సయ్య దురదృష్ట వశాత్తు మృతి చెందడంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద ఉన్న వారి కుటుంబ సభ్యులను



ఎమ్మెల్యే ఓదారుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు జిల్లా ఆసుపత్రిని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. ఆ సుపత్రి వెనుక భాగంలో డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్తను పూర్తి స్థాయిలో తొలగించి ప్లే గ్రౌండ్‌లా తయారు చేసినందుకు డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్‌ను అభినందించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## క్యాలెండర్, డైరీ అవిష్కరణ

కరీంనగర్, ప్రభాతవార్త :



బ్రహ్మణ ప్రొఫెషనల్ అఫీసర్స్ అసోయేషన్ అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ఆదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మణుల విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశం కల్పిస్తూ బ్రహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. బ్రహ్మణులు ఐక్యతగా సిఎం కెసిఆర్‌కు వెన్నంటి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కంకటి మాధవరావు, టిఎన్జీవో మాజీ అధ్యక్షులు రామ్‌కిషన్‌రావు, అఖిల బ్రహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్‌రావు, సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రాంమోహన్‌రావు, లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షులు జివి రంగారావు, సీనియర్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జర్నలిస్టు శ్రీనివాసరావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధితో డ్రైవర్ మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కోళ్ల రవీందర్ (36) కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆదివారం మృతి చెందాడు. వృత్తి రిత్యా డ్రైవర్‌గా కొనసాగుతున్న రవీందర్ గత సంవత్సర కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ అనేక ఆసుపత్రులు తిరిగి అప్పుల పాలయ్యాడు. అయినప్పటికీ వ్యాధి నయం కాకపోవడం, ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య మంజూల, ఇద్దరు పిల్లలు బిట్టు, తేజ ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కొల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడింది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 1990-91 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఒకే చోట కలుసు కున్నారు. దాదాపు 32 ఏళ్ల తర్వాత విద్యార్థులంతా ఒకేచోట కలవడంతో వారి సంతోషానికి అవదులు లేకుండా పోయాయి. సుదీర్ఘ విరామం తర్వాత కలిసిన విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. క్షేమ సమాచారాలు తెలుసుకోవడంతో విద్యార్థి దశలో ఉన్న సమమంలో చేసిన చిలిపి పనులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో చదువులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పచర్ అనుపాటి భారతి, ఎంపీటీసీ లింగంపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్‌కు టీషర్ట్స్ బహుకరణ

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు నేషనల్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, డెవలప్మెంట్ ఆఫీసర్ రామేశ్వరరావు ఆదివారం ఉచితంగా టీషర్టులను బహుకరించారు. అలాగే టీషర్టు అందించినందుకు రామేశ్వరరావును వాకర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్, వార్డు కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, కూతురు రాజేష్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కండి

**- టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రాం - ఖని ప్రెస్‌క్లబ్‌లో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కావాలని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రాం పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య వేదిక పోరాటాల ద్వారా సింగరేణిని కాపాడుకోవాలని అన్నార. ఇది ఒక ముందు అడుగు అని అన్నారు. సింగరేణి లేని తెలంగాణ అభివృద్ధి లేదని అన్నారు. ఉపాధికి,



వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి సింగరేణి పునాది అని, సింగరేణిని ప్రైవేటీకరించడం అంటే ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయటమే అన్నారు. తెలంగాణ వస్తే ఆంధ్ర పాలకుల దోపిడీ పోతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనుకున్నామని, కానీ పర్మినెంట్ కార్మికులను కుదించారని, తిరిగి 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, ఇది శ్రమ దోపిడీ అని అన్నారు. ఓసి గనుల స్థానంలో భూగర్భ గనులను ఆధునిక టెక్నాలజీతో ప్రారంభిస్తే పర్యావరణ విధ్వంసం అవు తుందని, ఉపాధి అవకాశాలు పెరుగు తాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరిస్తుందని, కేంద్రం వేలం వేసే పద్ధతిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్, టి.శ్రీనివాస్, విమలక్క, ఎంకె.బోస్‌లు బొగ్గు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి పోరాటాలు సరిపోవని, దేశ వ్యాపిత బొగ్గు గనుల నిరవధిక సమ్మెలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, ఐక్య వేదిక సంఘాలకు ఓట్లు, సీట్లు పంచాయతీ లేదని, సింగరేణి మనుగడకై చిత్తశుద్ధితో పని చేస్తామని అన్నారు. సదస్సులో నాయులు సార య్య, బి.క్రిష్ణ, కామెర గట్టయ్య, జి.రామయ్య, మణిరామ్ సింగ్ తదితరులున్నారు.

## నిరుపేద ఆర్యవైశ్యులను ప్రభుత్వం అదుకోవాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



నిరుపేద ఆర్యవైశ్యులను ప్రభుత్వం అదుకోవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీనివాస్ కోరారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి అందిస్తున్న సబ్సీడి రుణాలను తమకు కూడా వర్తింప జేయాలన్నారు. ఆర్థిక బలోపేతం కావడానికి ప్రభుత్వం రుణాలు అందించి, వైశ్యులను ప్రొత్సహించాలన్నారు. తమలో కూడా నిరుపేదల వైశ్యులు ఉన్నారని, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలన్నారు. వైశ్యులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చేపూరి అశోక్, అనంతుల శ్రీనివాస్, పబ్బ సుధాకర్, జొన్నల చిన్న శ్రీనివాస్, జొన్నల రాజేందర్, శ్రీరాములు, బొమ్మ సంతోష్, బొమ్మ శ్రీనివాస్, దొంతుల రాజులు ఉన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణలో బ్లూకోల్ట్ పాత్ర కీలకం కావాలి

**- సిఐ బొల్లం రమేష్**

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



శాంతి భద్రత పరిరక్షణలో బ్లూకోల్ట్ పాత్ర కీలకం కావాలని సిఐ బొల్లం రమేష్ అదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బ్లూకోల్ట్ సిబ్బందికి జాకెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాత్రి వేళల్లో పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించిన నేర నియంత్రణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి పడటంతో గీత కార్మికునికి గాయాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామానికి చెందిన బైరి రాములు గౌడ్ ఆదివారం ప్రమాదానికి గురయ్యారు. గీత కార్మికునికిగా ఉన్న బైరి రాములు ఆదివారం కల్లు గీసేందుకు చెట్టుపైకి ఎక్కాడు. ఈ క్రమంలో కాలు జారి కిందపడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన బాధితున్ని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాములు గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మరో ప్రైవేట్ ఆసుపత్రికి మారి మెరుగైన చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన పట్ల సర్పంచ్ ముక్కెర రాజకుమారీ శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొప్పుల దంపతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హన్మకొండ పర్యటనలో భాగంగా ఆదివారం హన్మకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి అమ్మవారిని కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు.శ్రీ భద్రకాళి అమ్మవారిని మంత్రి మంగళవారం ఆలయానికి చేరుకున్నారు.ఆలయ అధికారులు,వేద పండితులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.అనంతరం వేద పండితులు మంత్రికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మంత్రి వారి వెంట రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా భూమయ్య నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కొత్తవాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఇందులో అధ్యక్షునిగా నక్క భూమయ్య, ఉపాధ్యక్షునిగా అక్కినపల్లి రమేష్,కార్యదర్శి నక్క సురేష్, సహాయ కార్యదర్శి మాంకాళి అజయ్,కోశాధికారిగా నక్క రాకేష్‌లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఈ నియామకానికి కృషి చేసిన సంఘ సభ్యులకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వినయ్ భాస్కర్‌తో కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీపతి రమేష్‌పటేల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో శని వారం రోజున బిసి ముఖ్య నాయకుల సమావేశం ఎంపి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లి గ్రామస్తుడైన మున్నూరుకాపు కులస్తుడు సీపతి రమేష్ పటేల్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు సీపతి రమేష్‌ను బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు .బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు సీపతి రమేష్ పటేల్‌ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ వీరిని నియమించడం జరిగింది.వీరి నియామకం తేది 08-01-2023 నుండి అమల్లోకి వస్తుందని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల,ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే మహిళా సాధికారత సాధించిన వారౌతారని జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. ఆదివారం పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మేరు మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచి శుభపరిణామమని,మహిళల కోసం ప్రభుత్వం తరపున మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు,స్త్రీనిధి రుణాలు ఇవ్వడం జరుగుతుందని,వివిధ రకాల యూనిట్ల ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని,అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మేరు మహిళలు వేసిన మూడు ఉత్తమ ముగ్గులకు ప్రథమ బహుమతి గట్ల జాన్సీ రాణి,ద్వితీయ బహుమతి రామగిరి హరిక,తృతీయ బహుమతి రాపర్తి రాధికలకు పాల్గొన్న 40 మంది మేరు మహిళలు, యువతు లకు, పిల్లలకు బహుమతులు,జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు దాసరి లావణ్య ప్రవీణ్,పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేషం,జిల్లా అధ్యక్షుడు గట్ల రమేష్,పట్టణ ఉపా ధ్యక్షుడు రాగిల్ల నారాయణ,ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్,సహాయ కార్యదర్శి రాపర్తి రమ,కోశాధికారి మ్యాతరి మహేష్,జిల్లా కోశాధికారి రామగిరి శ్రీనివాస్, ప్రశాంత్, బహుమతుల ప్రధాతలు మాడిశెట్టి స్వప్న శ్రీనివాస్,వోదెల కమల గంగాధర్,మాజీ కోశాధికారి గట్ల రాధకిషన్,కొక్కు శ్రీనివాస్,సంఘ శ్రీధర్,గట్ల మాధవిప్రతాప్,పొల్కం గంగభవానిగంగాధర్,వోదెల యమున శంకరయ్య, పలువురు మేరు మహిళలు,సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు భృతి చెల్లించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

నిరుద్యోగులకు భృతి చెల్లించాలని ఉమ్మడి జిల్లా టీ బిసి నిరుద్యోగుల జేఏసి ప్రభుత్వం కోరుతూ తీర్మానం చేసింది.ఆదివారం ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కాలేజీ సమావేశ మందిరంలో ఉద్యోగ నియామకాలు పారదర్శకత అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,సభాధ్యక్షులు ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ సంక్షేమ జేఏసి అధ్యక్షుడు ధోనూరి భూమాచారి వహించారు.ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలేకి అండగా బాలికల విద్యకోసం కృషి చేసి ఆ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిన ఫాతిమా షేక్ జయంతిని ఘనంగా నిర్వహించి హరి అశోక్ కుమార్,దోనూరి భూమాచారి,బండారి విజయ్,సింగం భాస్కర్‌లు నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు 1,32,899 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.రాష్ట్రంలో అర్హులైన లక్షమందిలో సగటున 1,643 మందికి ఉద్యోగాలు లభించాయన్నారు.నిరుద్యోగులకు భృతి చెల్లించాలని కోరారు.టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగాల నియామకంలో దళారులను నమ్మి మోసపోవద్దని,పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ జేఏసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి,టిబిసి జేఏసి విద్యార్థి జేఏసి అధ్యక్షుడు ప్రకాష్,కార్యదర్శి సుగుణాకర్,నిరుద్యోగ సంక్షేమ జేఏసి ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో టిబిసి జేఏసి ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ 2023 క్యాలెండర్లను,డైరీలను హరి అశోక్‌కుమార్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 56 శాతం జనాభా ఉన్న బిసిలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 18 శాతం వాటా దక్కడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ కృష్ణ,కార్యదర్శి భూమయ్య,కోశాధికారి కె.గంగాధర్,జిల్లా, డివిజన్,మండలాల ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలకు తరలివచ్చిన గల్ఫ్ కార్మికులు

### వందలాది కార్మికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన భారత ప్రభుత్వం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారతదేశంలో నిర్వహిస్తున్న ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గల్ఫ్ నుండి కార్మికులు తరలివచ్చారని ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కుంభాల మహేందర్‌రెడ్డి తెలిపారు.ఈనెల 8 నుండి 10 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని 17వ ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలను భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుందని తెలిపారు.మహాత్మా గాంధీ దక్షిణాఫికా నుండి భారత్ తిరిగి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పాయ్ హయాంలో ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలను ప్రారంభించా రన్నారు. ఈ వేడుకలను విదేశాల్లో వ్యాపారం చేస్తున్న ప్రవాస భారతీ యులను ఆహ్వానించి ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలు,భారతదేశంలో విదేశీ పెట్టుబడులు,దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వం పూర్తి ఖర్చులను భరించి గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయ కార్మికులను మూడు ప్రత్యేక విమానాల్లో తీసుకురావడం జరిగిందన్నారు.యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి ఇండియన్ కౌన్సిలేట్ ఆధ్వర్యంలో సుమారు వందలాది గల్ఫ్ కార్మికులు శనివారం రాత్రి బయలుదేరి రాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎక్కువ మంది కార్మికులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారని తెలిపారు.దుబాయ్‌లోని భారత కౌన్సిలేట్ కార్యాలయం వారికి గల్ఫ్ కార్మికుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కుంభాల మహేందర్ రెడ్డి తెలిపారు.

### హుజురాబాద్ నియోజకవర్గం బీసీ సంక్షేమ

## సంఘం ఇన్చార్జ్‌గా ఇంగిలే రామారావు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జ్‌గా ఇంగిలే రామారావును నియమించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలనేది బీసీ సంక్షేమ సంఘం లక్ష్యమని, అందుకు బీసీలందరూ ఒక్కటై ఏకతాటిపై నడవాలని, రాజ్యాధికారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, శివ, కిరణ్, పరమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రారంభమైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 143హెచ్ ఐజెయు మహాసభలు

### - గోదావరిఖని నుంచి తరలివెళ్లిన యూనియన్ నాయకులు, జర్నలిస్టులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 143 హెచ్ ఐజెయు రాష్ట్ర, జాతీయ ద్వితీయ వార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని పటాన్ చెరు జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ప్రారంభం అయ్యాయి. 8 నుంచి 10 వరకు జరిగే ఈ మహాసభలకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సభ్యులు, టియుడబ్ల్యూజె పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు



నాయిని మధునయ్య, జిల్లా నాయకులు సిరిమల్లె మధు, ముచ్చకుర్తి కుమార్, రాష్ట్ర నాయకులు విలాసాగరపు శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు గంట రవి, వరుణ్, గోదావరి ఖని జర్నలిస్టులు మూడు వాహనాల్లో ఆదివారం ఉదయం తరలివెళ్లారు. హైదరాబాద్‌లో జరిగిన యూనియన్ మహాసభలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత, మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జరిగిన సమావేశాల్లో 15 రాష్ట్రాలకు సంబంధించిన ఐజెయు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది జిల్లా, యూనియన్ నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు, ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటి రోజు సమావేశం విజయవంతంగా జరిగింది.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం రాత్రి సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం, సింగరేణి చీ లైజన్ ఆఫీసర్ కల్వల నారాయణ చేతుల మీదుగా అధ్యక్షులు డి.పంతులా నాయక్, రామగుండం ఏరియా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైసన్ ఆఫీసర్ ఎస్టీ డాక్టర్ కె.పద్మ, ఏజెంట్ బానోతు సైదులు, మెనేజర్ నెహ్రు తదితరులున్నారు.

# వీరస్వామిగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజిగౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలో అన్నారం గ్రామానికి చెందిన రాచకొండ వీరస్వామిగౌడ్ తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న బావిలో ఒడ్డున కింద పడడంతో వెన్నుముక విభాగం విరిగి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్‌లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వీరస్వామిగౌడ్‌ను ఆదివారం సర్వాయిపాపన్నమోకుదెబ్బ గౌడసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరస్వామిగౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారదగౌడ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

# కన్నులపండువగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన 1985వ సంవత్సర బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అలుగునూర్‌లోని ఎన్‌వి కన్వెన్షన్ సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆనాటి మిత్రులు అకాల మరణం పొందిన విద్యార్థులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. 38సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు సంతోషంతో గత స్మృతులను గుర్తుకు చేసుకుంటూ కరచాలనం, ఆలింగనం చేసుకుని తమ ఆత్మీయ భావాలను పంచుకున్నారు. వారి వారి కుటుంబాల పిల్లల బాగోగులు అడిగి తెలుసుకుని పరిచయ కార్యక్రమాన్ని కొనసాగించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన మిత్రులందరు పాటలు పాడుతూ నృత్యం చేశారు. ఆనందంతో ఆత్మీయతలను పంచుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపిని ఆర్‌ఎస్‌ఎస్ పెంచి పోషిస్తుంది

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిజెపిని ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పెద్దపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పెరక సతీష్ అధ్యక్షతన స్థానిక ఎన్ఎస్‌గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగ, రైతు, ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతతత్వ శక్తులు పేట్రేగిపోతున్నాయని, దీనికి వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర దాగి ఉందని, దీన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు పోరాటాలకు సిద్ధంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కలవేన శంకర్, తాండ్ర సదానందం, మణికంఠ రెడ్డి, బాలసాని లెనిన్, చంద్రగిరి ఉదయ్, ఆరెపల్లి మానస్, కోడెం స్వామి, బండారు సదానందం, పోతుల రమేష్, శ్రీకాంత్, స్టాలిన్, రాకేష్, సాయి తదితరులున్నారు.

# పడకల్ సర్పంచ్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పడకల్ గ్రామ సర్పంచ్ కంది లావణ్య-విష్ణు ఇండియన్ ఐకాన్-2023 అవార్డు ఆదివారం అందుకున్నారు.ఈ మేరకు కరీంనగర్‌లోని ఫిలీం భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన జిసిఎస్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ విఆర్ శ్రీనివాస్‌రాజు సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించి అవార్డు అందజేశారు.192వ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో అభివృద్ధి పరచడమే కాకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా పూర్తి స్థాయిలో అమలు చేయడం వలన జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా ఈ అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య-విష్ణు జిసిఎస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ సభ్యుడు ఒరుగంటి ఆనంద్,కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు,మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

### మాస్టర్ ప్లాన్ సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అభివృద్ధి,సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను,రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష నాయ కులు అవసరమైతే నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని ఒక్కరోజు రాజకీయ పబ్బం కోసం వ్యాఖ్యలు చేస్తే ఊరు కునేది లేదని హెచ్చరించారు.ప్రతిపక్షాలు మాత్రం పసలేని విమర్శలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో దేశంలో ఎక్కడలేని విధంగా సుపరిపాలన సాగుతుందని పేర్కొన్నారు.జగిత్యాలలో కొత్త మాస్టర్ ప్లాన్ కోసం అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు విలువైన సూచనలు చేస్తే తీసుకుంటామన్నారు.అంతేకాని అర్థంలేని విమర్శలేని చేస్తే సహించ మన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని చైర్‌పర్సన్ పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే మాస్టర్ ప్లాన్‌లో హస్నాబాద్, తిమ్మాపూర్, తిప్పన్న పేట్ గ్రామ పంచాయతీ తీర్మానంతో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ప్రతిపక్షాల నాయకులు అనవసరంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రజ లను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మోతె గ్రామ పంచాయతీ రహదారి పరిధిలో పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్‌గా ఏర్పడింది. టౌన్ ప్లానింగ్,డిటిసిపి అధికారులతో మాట్లాడి మార్పు చేస్తున్నారు.పట్టణంలో మాస్టర్ ప్లాన్‌లో ఏదైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి సందేహాలను తొలగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు శ్రీలత రామ్మోహన్‌రావు, పద్మ సింగారావు,ముస్కు నారాయణ రెడ్డి,కప్పల శ్రీకాంత్,క్యాదాసు నవీన్,బోడ్ల జగదీష్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు వోల్లెం మల్లేషం,నాయకులు తిరుమలయ్య, కొలగాని సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ తొలగించింది మా హయాంలోనే

## స్ట్రీట్ వండర్స్‌కు ఇన్సూరెన్స్ కల్పిస్తాం

## మేం అధికారంలోకి వస్తే సీట్ వండర్స్‌కు లక్ష రూపాయలు అందజేస్తాం

## పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



స్ట్రీట్ వెండర్స్‌కు ఇబ్బందికరంగా ఉందని గత కాంగ్రెస్ మున్సిపాలిటీ హయాంలో చిట్టి వసూళ్లను తొలగించి రోజు వారి కూలీలను ఆదుకు న్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో జరిగిన ఫ్రూట్స్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల వారి సమావేశంలో ముఖ్య అతిథిగా పట్టభ్రదుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్క జగిత్యాలలో స్ట్రీట్ వెండర్స్ కోసం (తై బజార్) రోజువారి వసూల్ చిట్టి లేకుండా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, స్ట్రీట్ వెండర్స్‌గా బతుకుతున్న వారందరూ పేదవారని, వారికి రోజువారి చిట్టి వసూల్ భారంగా మారుతుందని, జగిత్యాల మున్సిపాలిటీకి ఇటువంటి ఆదాయం వద్దనుకొని, ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వచ్చినా తై బజార్ చిట్టి రద్దు పరిచామని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్ట్రీట్ వెండర్స్ బతుకులు మారడానికి ప్రభుత్వ పరంగా లక్ష రూపాయలు ఇప్పించే బాధ్యత నేనే తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి బండ శంకర్, ఫ్రూట్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షెన్న, ఉపాధ్యాక్షులు ఎస్‌కె. ఖదీర్, సమీర్ సెక్రెటరీ ఇమ్రాన్‌తో పాటు పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# 3లక్షలపై కార్మికులకు మెరుగైన వేతనం

## కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతన ఒప్పందం చేస్తాం-కొత్తకాపు లక్ష్మారెడ్డి

*రామగిరి, జనవరి08, ప్రభాతవార్త*



కోల్‌ఇండియా పరిధిలోని వివిధ సంస్థల్లో పని చేస్తున్న సుమారుగా 3లక్షలపై కార్మికుల, అలాగే సింగరేణిలోని 50వేలపై కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం అమలుకు బిఎంఎస్ ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని, అందులో భగంగానే గతంలోని 10వేజ్‌బోర్డులో కన్నా ఈ 11వ వేజ్‌బోర్డులో బేసిక్‌పై మెరుగైన వేతన ఒప్పందంను అమలు చేయడం జరిగిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి (జెబిసిసిఐ సభ్యులు) స్పష్టంచేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జి3 ఏరియాకు వచ్చిన బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డికి, ముఖ్య నాయకులకు ముందుగా కల్వచర్ల గ్రామం వద్ద యూనియన్ ధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా మొదలుకొని సెంటీనరీకాలనీ మీదుగా కార్మికుల పురవీధుల్లోంచి సిఎన్‌సిఓఏ క్లబ్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా 13 డివిజన్‌లకు సంబంధించిన అంశాలపై చర్చించిన ఆయన భవిష్యత్తులో యూనియన్‌ను ఏవిధంగా ముందుగా తీసుకెళ్ళాల్లో ముఖ్య నాయకులకు భోదన చేశారు. ఈక్రమంలో లక్ష్మరెడ్డి యూనియన్‌కి అనుబంధంగా పని చేస్తున్న వివిధ నాయకులను కలుపుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సంఘంలో క్రమశిక్షణతో పని చేస్తున్న వారిని పోత్సహిస్తూ వారి తగిన పదవులను కట్టాబెట్టాలన్నారు. దీంతో యూనియన్ కార్మికుల అవసరాల దృష్ట్యా సంక్షేమం పెంపుకు యూనియన్ చేస్తున్న పోరాటాలను కార్మికులకు వివరించాలన్నారు. విధంగా ప్రతి డివిజన్‌లో క్రమశిక్షణతో పనిచేసే నాయకులు యువ,సీనియర్ తీడాలు లేకుండా గుర్తించాలని నాయకులకు సూచించారు. అదే విధంగా గతంలో జరిగిన 10వేజ్‌బోర్డులో కన్నా ఈసారి జరిగిన ఒప్పందంలో (ఎంజిబి) బేసిక్‌పై 19శాతం అమలు చరిత్రాత్మకమని అన్నారు. గతంలో జరిగిన పలు వేజ్‌బోర్డుల సమావేశాలకు కమీటిలు వేయడంకే ధర్నాలు, సమ్మె నోటిసులు ఇవ్వనిదే తదితర చేస్తేకానీ వేజ్‌బోర్డుల కమీటీను వేయ్యలేదన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని 11వ వేతన ఒప్పందంను అతితక్కువ సమయంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు దిగకుండానే చర్చల్లో పాల్గొన్నడం జరిగిందన్నారు. చర్చల్లో శాంతియుతంగా 18నెలల వ్యవధిలోనే 19శాతం వేతన పెరుగదల సాధించామన్నారు. దీంతోపాటు 5సంవత్సరాల కాలపరిమితితో బిఎంఎస్ ప్రత్యేక చొరవ తీసుకొని సాధించడం జరిగిందన్నారు. దీంతో మొదటి క్యాటగిరి కార్మికును నుంచి మొదలుకొని సుమారుగా రూ.7వేలపై నుంచి 12వేలపై బేసిక్ ఆధారంతో పెరగనున్నదని అన్నారు. అదే విధంగా వివిధ అలావెన్స్‌లు పెరుగడం జరుగుతుందన్నారు. అదే విధంగా మళ్ళీ జరుగనున్న జేబీసీసీ సమావేశంలో మెడికల్ స్కీం, పెన్షన్, క్యాండర్ స్కీం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వాటిపై చర్చించి కార్మికుల సంక్షేమంకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతన ఒప్పందంకు, తదితర హక్కులకు జేబీసీసీ సమావేశంలో న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా సాయంత్రం అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడంతో ఆ సమావేశంలో పాల్గొన్నా నాయకులు సింగరేణి సంస్థలో జరిగిన వివిధ కుంభకోణాలు బొగ్గు, డిజిల్, ఇసుక, నిధుల తరలింపు తదితర వాటిపై సిబిఐతో విచారించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి కార్మికుల కొరకు సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కార్మికుల కొరకు నిరంతరంగా పని చేస్తున్న తీరును వివరించారు. ఈకార్యక్రమాల్లో బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవనాయక్ (జెబిసిసిఐ సభ్యులు) బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జి మండ రమాకాంత్, అఖిల భారత ఖాదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్, మామిడి స్వామి, పున్నమనేని వేణుగోపాల్‌రావు, ఆకుల హరీష్, సాయవేణి సతీష్, వడ్డేపల్లి కుమార్, పోతరాజు రాజు, గాజుల వెంకటస్వామి, శ్రీధర్ రెడ్డి, వల్లెపు సురేష్, పెండం సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె(హెచ్-143) ప్లీనరి సమావేశాలకు తరలివెళ్ళిన జర్నలిస్టులు

*కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్-143) ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ప్లీనరీ సమావేశాలకు కరీంనగర్ జిల్లాలోని జర్నలిస్టులు తరలివెళ్లారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ప్లీనరీ సమావేశాల పోస్టర్‌ను అవిష్కరించి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న జర్నలిస్టుల వాహనాలను ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలో తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్ - 143) నాయకులు, జర్నలిస్టులు తదితరులు తరలివెళ్లారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు రాణించాలి

## - డిఇఓ డి.మాధవి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*




ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను నేటి నుంచి మూడు రోజుల పాటు సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల కొండాపూర్ నిర్మల్ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో జిల్లా విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభతో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి అన్నారు. ఈ నెల 9 నుంచి 11 తేదీల్లో జరుగనున్న ప్రదర్శనకు తరలివెళ్తున్న 22 మంది విద్యార్థులు, వారి గైడ్ టీచర్లతో కూడిన ప్రత్యేక వాహనంను ఆదివారం పెద్దపల్లి విద్యా వనరుల కేంద్రం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించి పలు సూచనలు చేశారు. సాంకేతిక బొమ్మలు ప్రధాన ఇతి వృత్తంతో జరిగే ఈ రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లోని ఏడు ఉప అంశాల్లో జూనియర్ విభాగంలో జి.నితేష్, బి.రఘునాథ్, ఎం.ఇంద్రాణి, ఎన్.నిశాంత్, ఐ.రాంచరణ్, ఎ.శ్రీప్రణవి, టి.సాన్వి, సీనియర్ విభాగంలో ఎం.మనీష, టి.కావ్య, ఎండి.అల్మాజ్, షిఫా షకీల్, కె.జెస్విత, ఇ.అమూల్య, ఎ.అజయ్ నాయక్, ఎం.అన్షలు పాల్గొంటున్నారు. బోధనోపకరణాలలో ఐ.సౌమ్య, డి.కౌండిన్యలు పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనకు డి.హర్షిత, ఆర్.సందీప్, కె.ఆకాష్, సిహెచ్.అనిల్, ఎ.నీరజ్ కుమార్, మిలన్ సనాలు వారి వారి గైడ్ టీచర్లతో హాజరవుతున్నారని డిఇఓ పేర్కొన్నారు. ఈ ద్వయ ప్రదర్శనల్లో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావుతోపాటు 45 మ ంది విద్యార్థి, ఉపాధ్యాయ బృందం పాల్గొంటున్నారని డిఇఓ తెలిపారు.

# రైతు భీమా అందజేసిన బీఆర్ఎస్ సుంకె రవిశంకర్

*కొడిమ్యాల ప్రభాత వార్త:*



కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామానికి చెందిన బుర్ర గంగరాజు అనారోగ్యంతవారి కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గారు వారి ఇంటికి వెళ్ళి 5 లక్షల విలువ గల రైతు భీమా ప్రొసీడింగ్ ను అందించారు, వారి పేరుతో భూమి ఉండడంతో రైతు భీమాకు అర్హులు కావడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 5 లక్షల రూపాయల రైతు భీమా ప్రొసీడింగ్ ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గారు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భీమా పథకాన్ని ప్రవేశపెట్టలేదని అన్నారు. రైతుల బాగోగుల గురించి ఆలోచించేది దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతు చనిపోతే రైతు భీమా పథకం ద్వారా రైతులను ఆదుకున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ ప్రభుత్వమే రైతులకు భీమా ప్రీమియం చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసి తో ఒప్పందం చేసుకొని సంవత్సరానికి దాదాపుగా మూడువేల కోట్ల రూపాయలు రైతుల తరపున భీమా ప్రీమియం కడుతుందని తెలిపారు, రైతు భీమా పథకం ద్వారా రైతు చనిపోయిన కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు, రైతుల కోసం రైతు బంధు పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 10 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వం అని అన్నారు, రైతు పండించిన పంటను వారి ఊరిలోనే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు, రైతుల కోసం రైతు కళ్ళాలు ఇవ్వడం జరిగిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు భీమా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగంటి మల్లేశం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే వైద్య శిబిరం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 8:

బడుగు, బలహీన వర్గాల వైద్యం కోసం మానాన్న పరితపించేవారని వారి స్ఫూర్తితోనే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నర్సింహయ్య 67వ జయంతిని పురస్కరించుకొని అదివారం ఎన్ఎల్ పౌండేషన్ అధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం దివంగత నేత మానాన్న శ్రమించారని వారి స్ఫూర్తితోనే సాగర్ నియోజక వర్గంలో పని చేస్తునాన్నఇ బలహనీ వర్గాల సంక్షేమం కోసం సేవలు అందించడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డాక్టర్లను అభినందించారు. పేదలకు వైద్యం అందించేందుకు వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి తీసుకువచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. వైద్యులు పరిశీలించిన





అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే భగత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, సాదం సంపత్‌కుమార్, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్లు జువ్వాజి వెంకటేశం, మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు , తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, గుంటుక వెంకట్‌రెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, సురభి రాంబాబు, డాక్టర్లు రవీందర్‌రెడ్డి, యడవల్లి వృద్వీరెడ్డి, పల్లవి, రంగాసంతోస్, విజయకుమార్‌రెడ్డి, ఖాజా, సాయి, కిరణ్‌రెడ్డి, రవి, నవీన్‌కుమార్, రాఘవేంద్ర, రవిప్రకాష్, శ్రీనివాస్, వెంకటకృష్ణ, ముస్తాక్, పీఏసీఎస్ వైద్య సిబ్బంది, అశా వర్కర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, సతీష్, సుధాకర్, నరేందర్, అన్వర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణే ధ్యేయంగా దూసుకుపోతున్న కెసిఆర్ సర్కార్

## - ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దామరచర్ల జనవరి 8 ప్రభాతవార్త

బంగారు తెలంగాణే ధ్యేయంగా కెసిఆర్ సర్కార్ అభివృద్ధిలో దూసుకుపోతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస ్కర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొత్తపేటతండా, నూనావత్‌తండా, తెట్టెకుంట గ్రామాలలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయితీ భవనాలకు శంకు స్థాపన చేశారు. కొత్తపేటతండా, గోన్యాతండా, కెజెఆర్ కాలనీ, కేతావత్‌తండా, భిలావర్‌పూర్, బాలాజీనగర్, కేశవాపురం, మాన్‌తండా, నూనా వత్‌తండా, లావూరి భీక్యతండా, తెటె ్టకుంట, జైత్రాంతండాలలో ఎస్‌డిఎఫ్ గ్రాంట్ ద్వారా



మంజూరైన రూ.2కోట్ల 60లక్షల నిధులతో పలు సిసిరోడ్ల నిర్మాణ కార్యక్రమాలకు శంకు స్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృది ్ధలో దేశమే తొంగి చూసేలా అనేక పథకాలతో అభివద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఇచ్చిన హామీలకంటే ఎక్కువగా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వం తమ దేనన్నారు. పారిశ్రామి కాభి వృద్ధిలో ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టిసారించి జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కుందూరు వీర కోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలితాహాతీరాం, ఎంపిపి ధీరావత్ నందినిరవితేజ, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వర్లుగౌడ్, పడిగపాటి కోటిరెడ్డి, బైరం గోపి, దత్తునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొనా ్నరు.

# సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి ముగ్గులు

కోదాడ రూరల్, జనవరి 08 ప్రభాతవార్త

సంక్రాంతి సమయంలో మహిళా సోదరీమణులు తమ ఇళ్ల ముందు వేసే రంగవల్లులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, ఆడపడుచుల అభిమాన పండుగ సంక్రాంతి ముగ్గుల సంబరాలు అన్నారు. సంక్రాంతి పండుగ పల్లె జీవనాన్ని, ఉనికిని ప్రతిబింబిస్తుందని, రైతులకు ఎంతో ముఖ్యమైన పండుగ అని తెలియజేశారు. ప్రకృతిని గౌరవిస్తూ, ఆరాధిస్తూ మనిషి జీవితాన్ని కొనసాగించాలన్నారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ముగ్గులో శాస్త్రీయత ఉంటుందని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



తెలుగు అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ఎంపిపి కవితారెడ్డి, సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం, కౌన్సిలర్లు కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, కోట మధు, గుండెల సూర్యనారాయణ, ఖదీర్‌భాష, ఖాజా, బెజవాడ శ్రావణ్, మేదర లలిత, కమదన చందర్‌రావు, రోజారమణి, భాగ్యమ్మ, రహీం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరాలయంలో చతుర్వావై పారాయణం

నకిరేకల్,8జనవరి,ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవ సందర్భంగానెలరోజులపాటు స్వామివారికి అష్టోత్తరశతనామావళి,తోమాల సేవ, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానంఅల్వార్ దివ్య ప్రభంగా ప్రాజెక్టు వారు నియమించిన ప్రవచకులు శ్రీమాన్ కైరంకొండ వెంకటేవ్వర్లుచే చతుర్వావై పారాయణం, ప్రవచనం నిత్యం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆదివారం స్వామివారికి మంగళాశాసనం కావిస్తూ అండివ్వలగం అనే 24వ పాశురం అర్థాన్ని వివరించారు. ఈ మంగళాశాసన కార్యక్రమంలో పట్టణంలోని





భక్తులు ,స్త్రీలు నివాళులతో ఘనంగా స్వామి వారిని సేవించారు. ఈ కార్యక్రమం ఆలయ పూజారి కారంపూడి లక్ష్మణాచార్యులు, ఆలయచైర్మన్ భువన గిరి వెంకటేశ్వర్లు నిర్వహించగా భక్తులు పాలవరపు ఆజాద్ మంగతాయి , కందగట్ల పరమేశ్వరిచ సంధ్య,శోభ,చ ఝాన్సీ, సుమతి, శాంతమ్మ, గీత, లక్ష్మి,జానకి, కళ్యాణి, కృష్ణవేణి, పద్మజ, గంధం పద్మ,కల్పన, స్వరూప, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం : ఎసిపి ఉదయ్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 8 ప్రభాతవార్త



జుక్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యంను పెంపొం దించేందుకు దోహదపడుతాయని చౌటుప్పల్ ఎసిపి ఉదయ్‌రెడ్డి అన్నారు. షటిల్ లవర్స్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని, గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, మాజీ ఎంపిటిసి బత్తుల శంకరయ్య, షటిల్ లవర్స్ గ్రూపు సభ్యులు రామిడి మల్లారెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కొయ్యడ శేఖర్, ఐతగోని నర్సింహా, వై.రవికిరణ్‌విష్ణు, ప్రసాదం వినయ్ తదితరులున్నారు.

# పెరిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ టౌన్, జనవరి 08 ప్రభాతవార్త



జిల్లా పెరిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని మం త్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెరిక కుల భవన నిర్మాణం సూర్యాపేట జిల్లా కేంద్రంగా కొంత స్థలాన్ని త్వరలోనే అధికారకంగా ప్రకటిస్తామని, నిర్మాణానికి కూడా సహకరిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు వనపర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరణ కోసం నాలుగు నియోజకవర్గాల నుండి విచ్చేసిన కుల పెద్దలు, నాయకులు, సంఘ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల రాంబాబు, కుల పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్‌కుమార్, పెరిక హాస్టల్ కార్యవర్గ సభ్యులు, అన్ని నియోజకవర్గాల మండల, పట్టణ, గ్రామ కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రి బాయి పూలే అవార్డుకు ఎంపిక

నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎస్. రజిని సావిత్రి భాయి పూలే అవార్డుకు ఎంపికైంది. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు. ప్రశంసా పత్రం, మెమెంటోలను అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మానం చేశారు. అవార్డు రావడం తనకెంతో సంతోషంగా ఉందని రజిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.